# ప్రజాశక్తి

ఆదివారం 1 జనవరి 2023 8 పేజీలు




ఎన్‌టిఆర్



కృష్ణా

## విధుల్లో మున్సిపల్ కార్మికుడు దుర్మరణం

- న్యాయం చేయాలని సిఐటియు, సిపిఎం నేతల నిరసన
- అరెస్టు చేసిన పోలీసులు - పలు స్టేషన్లకు తరలింపు
- వెహికల్ డిపో వద్ద మెరుపు సమ్మె

**ప్రజాశక్తి - విజయవాడ :** ఎక్సెల్ ప్లాంట్లో కార్మికుడు దుర్మరణం చెందడం, అధికారులు ఈ ఘటనపై మున్సిపల్ అధికారులు, అధికార పార్టీ ప్రజాప్రతినిధులు సరిగా స్పందించకపోవడంతో శనివారం మున్సిపల్ కార్మికులు పెద్దఎత్తున ఆందోళనకు దిగారు. నిరసనకు దిగడంతో తీవ్ర ఉద్రిక్తత ఏర్పడింది. న్యాయం చేయాలని కోరిన కార్మికులను, సిఐటియు, సిపిఎం నేతలను పోలీసులు అక్రమంగా అరెస్టు చేయడం, వారిని వివిధ స్టేషన్లకు తరలించడం వంటి ఘటనలు చోటుచేసుకున్నారు. బాధిత కుటుంబానికి న్యాయం చేయకపోగా, పోలీసులను పెద్దఎత్తున మొహరించి విశక్షణారహితంగా అరెస్టలకు పూనుకోవడం కార్మికుల్లో ఆగ్రహానికి కారణమైంది. రాత్రి వరకూ తమ ఆందోళన కొనసాగించారు.

కండ్రిక రాజీవ్‌నగర్‌కు చెందిన చక్కా రాజేష్ (25) వెహికల్ డిపోలో రెండేళ్ల నుండి అవుట్‌సోర్సింగ్ పద్ధతిలో డ్రైవర్‌గా పని చేస్తున్నాడు. శనివారం మధ్యాహ్నం ఎక్సెల్‌ప్లాంట్లో తాను పని చేసే వాహనం టైరు కింద గాజు పెంకు ఉందని, వంగి దానిని తీయబోయే సమయంలో ఆ బాబ్‌కాట్ వాహనానికి ఉండే బకెట్ రాజేష్ తలపై పడింది. దీంతో ఆయన అక్కడికక్కడే మరణించాడు. ఈ ఏడాది జూలైలో వివాహమైంది. కృష్ణలంకలో నివాసముండే రాజేష్

(మిగతా 6లో)



మృతిచెందిన కార్మికుడు



ఎక్సెల్ ప్లాంట్ వద్ద ఆందోళన చేస్తున్న దృశ్యం (పైన), నేతలు బాబూరావు, కాశీనాథ్, దుర్గారావును అరెస్టు చేసి తీసుకెళుతున్న పోలీసులు



వెహికల్ డిపో వద్ద ఆందోళనలో సిఐటియు నేతలు ఎన్‌సిహెచ్.శ్రీనివాస్, ఎ.వెంకటేశ్వరరావు, ఎం.బి.సుధాకర్ తదితరులు

## కొత్త ఆశలు

- ఫిబ్రవరిలో పోర్టు నిర్మాణం ప్రారంభం
- మార్చిలో టిడ్కో గృహాల పంపిణీ
- ఊరిస్తున్న మచిలీపట్నం -రేపల్లే రైల్వేలైన్ సర్వే
- కృష్ణానదిపై ప్రకాశం బ్యారేజీ దిగువన మరో రెండు బ్యారేజీలు

**ప్రజాశక్తి - కృష్ణాప్రతినిధి**

'2022 సంవత్సరానికి ప్రజలు గుడ్‌బై చెప్పారు. శనివారం అర్ధరాత్రి 12 గంటలు దాటగానే పెద్ద ఎత్తున టపాసులు కాల్చుతూ 2023కు ఘన స్వాగతం పలికారు. కేక్‌లు కట్‌చేశారు. స్వీట్లు పంచుకున్నారు. యువత పెద్ద ఎత్తున రోడ్లపైకి వచ్చారు. వాహనాలపై తిరుగుతూ హ్యాపి న్యూయిర్ చెప్పుకుంటూ సందడి చేశారు. స్వీట్లు పంచుకున్నారు. జిల్లాలో సుదీర్ఘకాలంగా పెండింగ్‌లోని ఉన్న కీలక ప్రాజెక్టుల పురోగతి ఈ నూతన సంవత్సరంలో జిల్లాలోని కీలక ప్రాజెక్టులో నిర్మాణంలో ముందడుగు పడుతుందనే ఆశలు చిగురిస్తున్నాయి. బందరు పోర్టు నిర్మాణ పనుల టెండర్‌ను మెగా సంస్థ దక్కించుకుంది. దీనికి అవసరమైన రుణాలను కేంద్ర సంస్థ మంజూరు చేసింది. ప్రజల చిరకాలవాంఛ బందరు పోర్టు నిర్మాణపనులు ఫిబ్రవరిలో ప్రారంభించడానికి ప్రభుత్వం సిద్దమవుతోంది. దీనిలో భాగంగానే పోర్టు ప్రాంతాన్ని జాతీయ రహదారులు, రైల్వే లైన్ కనెక్టవిటీ చేయడానికి భూ సేకరణకు ఇటీవల నోటిఫికేషన్ ఇవ్వడం ప్రాధాన్యత సంతరించుకుంది. కొద్ది నెలల క్రితం తిరిగి తెరపైకి వచ్చిన మచిలీపట్నం– రేపల్లె రైల్వే లైన్ సర్వే పనులు మొదలయ్యే అవకాశం కనిపిస్తోంది. భూ గర్భజలాల్లోకి ఉప్పునీరు చొచ్చుకురాకుండా నివారించేందుకు ప్రకాశం బ్యారేజీకి దిగువన మోపిదేవి మండలం బండికోళ్ళలంక, పెనమలూరు మండలం మద్దూరు ప్రాంతాల్లో కృష్ణానదిపై మరో రెండు బ్యారేజీల నిర్మాణానికి సమగ్ర నివేదిక సిద్దం అయింది. కొత్త ఏడాదితో టెండరు దశ దాటే అవకాశం ఉంది. మచిలీపట్నంలో 2,304, గుడివాడలో 8912, ఉయ్యూరులో 2,496 చొప్పున మొత్తం 13,7121 మంది లబ్దిదారులకు మార్చిలో టోడ్కో గృహాలు పంపిణీ జరగనుంది. జగనన్న కాలనీల్లో 93, 245 గృహాలు మంజూరు కాగా, పనులు ప్రారంభమైన 79,353 గృహాలకు సంబంధించి ఈ ఏడాది

(మిగతా 6లో)



మచిలీపట్నం చేరిన జాతాలో సిఐటియు నేతలు రమాదేవి, అజయ్ తదితరులు

## కార్మికవర్గంపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ముప్పేట దాడి

### సిఐటియు రాష్ట్ర నాయకులు డి.రమాదేవి, కె.అజయ్

**ప్రజాశక్తి - కలెక్టరేట్ (కృష్ణా) :** స్వాతంత్ర్యం వచ్చిన 75 సంవత్సరాల తర్వాత ఎన్నడూలేని విధంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కార్మిక వర్గంపై ముప్పేట దాడి చేస్తున్నాయని సిఐటియు రాష్ట్ర నాయకులు డి. రమాదేవి, కె అజయ్ ఆందోళన వ్యక్తం చేశారు. జనవరి 2, 3, 4,తేదీల్లో భీమవరంలో జరిగే సిఐటియు 16 వ రాష్ట్ర మహాసభను విజయవంతం చేయాలని కోరుతూ కుప్పంలో బయలుదేరిన సిఐటియు రాష్ట్ర జాతా (కార్మిక చైతన్య యాత్ర) శనివారం అవనిగడ్డ, చల్లపల్లి, మచిలీపట్నం, పెడన, గుడ్లవల్లేరు, మీదుగా గుడివాడ వరకు సాగింది. ఈ సందర్భంగా కష్ణాజిల్లా కేంద్రమైన మచిలీపట్నం కోనేరు సెంటర్‌లో నిర్వహించిన సభలో రమాదేవి, కె అజయ్ మాట్లాడుతూ సర్వసందపలను సష్టించేది కార్మికవర్గమని, దేశాభివద్ధికి మూలం కార్మికులు చెమటోర్చి ప్రాణాలను సైతం లెక్క చేయకుండా అన్ని రంగాల్లో ఉత్పత్తిని సాధిస్తున్నారని, కానీ స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత ఎన్నడూలేని విధంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కార్మికవర్గంపై దాడి చేస్తున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. నిజ వేతనాలు పడిపోతున్నాయని, ధరలు మాత్రం పెరుగుతున్నాయని అవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు కృష్ణా జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు చౌట పల్లి రవి, మాదల వెంకటేశ్వరరావు, ఉపాధ్యక్షులు వై నరసింహారావు, ఐసిఐయు డివిజన్ కార్యదర్శి,జి.కిషోర్ కుమార్, కార్మిక సంఘాల నాయకులు కెవి.గోపాల్ రావు, వి.వి.రమణ రావు, పోలినాయుడు, కరీముల్లా , ఏ రమాదేవి, శ్రామిక మహిళా కన్వీనర్. పి. ధనశ్రీ, కె. నాగభూషణం, కిరణ్ మై, బి.సుబ్రహ్మణ్యం, సిహెచ్ జయరావు తదితరులు పాల్గొన్నారు.

## సిఐటియు రాష్ట్ర జాతాకు ఘన స్వాగతం

### నేడు విజయవాడలో పర్యటన

**ప్రజాశక్తి-విజయవాడ :** జనవరి 2, 3, 4 తేదీల్లో భీమవరంలో జరిగే సిఐటియు రాష్ట్ర మహాసభను విజయవంతం చేయాలని కోరుతూ హిందూపురం నుండి బయలుదేరిన సిఐటియు రాష్ట్ర జాతా శనివారం రాత్రి విజయవాడకు చేరుకుంది. గుంటూరు జిల్లా తాడేపల్లి నుంచి ఎన్‌టిఆర్ జిల్లా విజయవాడలోకి ప్రవేశించిన ఈ జాతాకు సిఐటియు జిల్లా నేతలు వారధి వద్ద ఘనంగా స్వాగతం పలికారు. రాణిగారితోటలని సిఐటియు జిల్లా కార్యాలయంలో జాతాలని నేతలు బస చేశారు. ఈ జాతాలో సిఐటియు రాష్ట్ర నాయకులు కె.స్వరూపరాణి, ఆర్‌వి నర్సింహారావు, కె సుబ్బరావమ్మ, పి ఆజయ్‌కుమార్ ఉన్నారు. రాణిగారితోటలోని సిఐటియు జిల్లా కార్యాలయం నుంచి ఆదివారం ఉదయం 7.45 గంటలకు బయలు దేరుతుంది. అక్కడి నుంచి 8 గంటలకు బెంజిసర్కిల్, 9.15 గంటలకు గవర్నర్‌పేట, 11 గంటలకు మ్యాంగోమార్కెట్, మధ్యాహ్నం 12 గంటలకు కెబిఎన్ కళాశాల సమీపంలోని నెహ్రూబొమ్మ సెంటర్లకు చేరుకుంటుంది. ఈ సందర్భంగా ఆయా సెంటర్లలో సభలు జరుగుతాయి. భోజనం అనంతరం విజయవాడ నుంచి బయలు దేరి కృష్ణాజిల్లా గన్నవరం వెళుతుంది. ఈజాతాను నగరంలోని కార్మిక, ఉద్యోగవర్గం విజయవంతం చేయాలని సిఐటియు ఎన్‌టిఆర్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్‌సిహెచ్ శ్రీనివాస్ పిలుపునిచ్చారు.

# అభివృద్ధి,సంక్షేమం కాగితాలకే పరిమితం

● సిపిఎం ఫ్లోర్‌లీడర్ బోయి సత్యబాబు



**ప్రజాశక్తి-విజయవాడ :** విజయవాడలో అభివృద్ధి, సంక్షేమం కాగితాలకు, ప్రచారాలకే పరిమితం అని, భారాలు, పథకాల కోతలు, వైఫల్యాల పాలనగా గడిచిన ఏడాది కాలం సాగిందని సిపిఎం ఫ్లోర్‌లీడర్ బోయి సత్యబాబు అన్నారు. విఎంసిలోని తన చాంబర్‌లో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ముందుగా నగర ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. అధికార వైసిపి నగర ప్రజలకు ఇచ్చిన హామీల అమలు, నగరాభివృద్ధి కోసం నూతన సంవత్సరంలో సిపిఎం నిర్వహించే పోరాటాలకు ప్రజలు సంపూర్ణ మద్దతు నివ్వాలని కోరారు. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల నుంచి నిధులు తీసుకురావడంలో కానీ, నగర ప్రజలపై భారాలు వేయకుండా పాలన సాగించడంలో అధికారవైసిపి ఘోరంగా విఫలమయిందని దుయ్యబట్టారు. అభివృద్ధి ఏమో కానీ...అడుగడుగునా అవినీతి రాజ్యమేలుతుందని విమర్శించారు. నీటి మీటర్లు, చెత్త పన్ను, ఆస్తి పన్ను, రకరకాల పన్నుల రూపంలో వందల కోట్ల మేర భారాలు మోపి నగర ప్రజలను పాలకపక్షం భారాల ఏడాదిగా నడిపించిందన్నారు. ప్రజలకు గృహ సదుపాయం కల్పిస్తున్నట్లు గత మూడున్నరేళ్ల నుంచి ఊరించడమే తప్పా...ఒక్క ఇంటిని కూడా ఇచ్చిన దాఖలాలు లేవని మండిపడ్డారు. ఎపి గ్రాంట్, 14వ ఆర్థిక సంఘం, 15వ ఆర్థిక సంఘం, స్ట్రామ్ వాటర్ డ్రైన్ తదితర రూపాల్లో నగరపాలక సంస్థకు కేంద్ర-రాష్ట్ర ప్రభుత్వాల నుంచి రావాల్సిన రూ. 620 కోట్లు నిధులను రాబట్టడంలో పూర్తిగా వైఫల్యం చెందిందన్నారు. ఫలితంగా నగర ప్రజలకు మౌలిక సదుపాయాలు కల్పించడంలో అధికారపక్షం విఫలం చెందిందన్నారు. అంతర్గత రహదారులకు కనీస మరమ్మతులు లేక అధ్వాన్నంగా తయారయ్యి, కొద్ది పాటి వర్షం పడినా నగర ప్రజల అవస్థలు వర్ణనాతీతంగా తయారయిందన్నారు. రూ. 40 కోట్ల చెత్త పన్ను, మరో 40 కోట్లకు పైగా అదనంగా ఆస్తి పన్ను భారాలు మోపి ప్రజలను పీల్చి పిప్పి చేస్తున్నారని అన్నారు. రూ. 100 కోట్ల అమృత్ పథకం ద్వారా ప్రతి ఇంటికీ నీటి మీటర్లు బిగించి, నీటితో వ్యాపారం చేయడానికి మధురానగర్, తదితర ఏరియాల్లో వర్క్స్ ప్రారంభించారని, దీనిని ప్రజలను కలుపుకొని తమ పార్టీ ఈ చర్యను అడ్డుకుంటుందని తెలిపారు. భారాలకు వ్యతిరేకంగా, హామీలు అమలు కోసం, నగర మౌలిక సదుపాయాల కోసం నూతన సంవత్సరంలో సిపిఎం పోరు బాటకు నగర ప్రజలు కదిలి రావాలని విజ్ఞప్తి చేశారు.

## మిస్సింగ్ కేసును చేధించిన పోలీసులు

**ప్రజాశక్తి-ఇబ్రహీంపట్నం :** ఇబ్రహీంపట్నం పోలీసులు 24 గంటల్లో బాలికల మిస్సింగ్ కేసును చేధించిన సంఘటన కొండపల్లి మున్సిపాలిటీలో జరిగింది. కొండపల్లి చెందిన ఇద్దరు బాలికలు మిస్సయినట్లు ఇబ్రహీంపట్నం పోలీసులకు శుక్రవారం రాత్రి ఫోన్‌కాల్ రావడంతో విజయవాడ పోలీస్‌కమీషనర్ క్రాంతి రానా టాటా ఆదేశాల మేరకు సిఐ పలివెల శ్రీను ఆధ్వర్యంలో ఎస్సై పాపారావు వెంటనే కేసు నమోదు చేసి తన సిబ్బందితో కలిసి విజయవాడ గుంటూరు బస్టాండ్‌ల్లో రైల్వేస్టేషన్ వద్ద గాలించార. గుంటూరు జిల్లా గోరంట్ల భాష్యం క్యాంపస్ సమీపంలో ఇద్దరు బాలికలను గుర్తించి వారిని అదుపులోకి తీసుకుని వారి తల్లిదండ్రులకు అప్పగించారు.

## జగనన్న ఇళ్ల నిర్మాణాల పరిశీలన



**ప్రజాశక్తి-వత్సవాయి :** రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రతి పేదవాడికి గృహం ఉండాలనే లక్ష్యంతో ముందుకెళుతున్నట్టు పోలంపల్లి సొసైటీ అధ్యక్షులు, వైయస్సార్సీపి సీనియర్ నాయకులు కాటేపల్లి రవికుమార్ అన్నారు. మండలంలోని లింగాల గ్రామంలో శనివారం జగనన్న హౌసింగ్ కాలనీ నిర్మాణస్థితిని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి ప్రవేశపెట్టిన నవరత్నాలు ప్రతి పేదవాడికి అందుతున్నాయన్నారు. మన రాష్ట్రాన్ని ఆదర్శంగా తీసుకొని మిగతా రాష్ట్రాలు సంక్షేమ పథకాలు ప్రవేశపెడు తున్నాయని పేర్కొన్నారు. మండల జడ్పిటిసి ఏసపోగు దేవమణి, వత్సవాయి మండల వైస్ ఎంపీపీ కాటేపల్లి రామలక్ష్మి, గ్రామ వైయస్సార్ సిపి నాయకులు అంబోజి జీవరత్నం, లాజరు, వైయస్సార్ పార్టీ మండల నాయకులు కాటేపల్లి రవికుమార్, రమాకాంతు, కోటయ్య, శ్రీనివాసరావు, పాల్గొన్నారు

## కోచింగ్ సెంటర్లో నూతన సంవత్సర వేడుకలు

**ప్రజాశక్తి-నందిగామ :** పట్టణంలోని ఓసి క్లబ్‌లో ఎమ్మెల్యే డాక్టర్ మొండితోక జగన్ మోహన్ రావు ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉచిత కోచింగ్ సెంటర్ లో నిర్వహించిన నూతన సంవత్సర వేడుకల్లో శాసనమండలి సభ్యులు డాక్టర్ మొండితోక అరుణ్ కుమార్ పాల్గొని కేక్ కట్ చేసి విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు. స్థానిక అధ్యాపకులు వాసుదేవరావు, నరేంద్ర పాల్గొన్నారు.

## కార్మిక చట్టాలు రద్దు చేయడం దారుణం

**ప్రజాశక్తి -తిరువూరు :** ముఠా వర్కర్స్ యూనియన్ తిరువూరు మండల మహాసభ తిరువూరు సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో మట్టగుంజ బాబు అధ్యక్షతన శనివారం జరిగింది. ఈసందర్భంగా సిఐటియు సీనియర్ నాయకులు ఎస్వీ.భద్రం మాట్లాడు తూ కార్మిక చట్టాలను కేంద్ర ప్రభుత్వం రద్దుచేసి కార్మికులకు అన్యాయం చేయటం సిగ్గుచేటన్నారు. అనంతరం ముఠా వర్కర్స్ యూనియన్ మండల అధ్యక్ష కార్యదర్శులుగా మట్టగుంజ బాబు, మరకాల ఇజ్రాయిల్, గౌరవాధ్య క్షులుగా బి.వెంకటేశ్వ రరావు, ఆకుల రామారావు, సభ్యులుగా ఇస్సాకు, లాలయ్య, శ్రీను, దుర్గాప్రసాద్, కృష్ణ, ముఖ్య సలహాదారులుగా ఎస్వీ.భద్రం, ఆకుల రవి ఎన్నికయ్యారు.

## దుర్గమ్మను దర్శించుకున్న హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి

**ప్రజాశక్తి - వన్‌టౌన్ :** ఇంద్రకీలాద్రిపై వున్న శ్రీకనకదుర్గమ్మ వారిని రాష్ట్ర హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ప్రశాంత్ కుమార్ మిశ్రా కుటుంబ సభ్యులతో కలిసి శనివారం దర్శించుకున్నారు. ఆయనకు ఆలయ ఇఓ దర్భముళ్ళ భ్రమరాంబ ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి అమ్మవారి దర్శనం చేయించారు. అనంతరం వీరికి ఆలయ వేదపండితులు వేదాశీర్వచనం చేయగా, కార్యనిర్వహణాధికారి శ్రీ అమ్మవారి ప్రసాదం, శేషవస్త్రం, చిత్రపటం అందజేశారు.

## నానో టెక్నాలజీపై సదస్సు

**ప్రజాశక్తి-తిరువూరు :** స్థానిక శ్రీ వాహిని ఇంజనీరింగ్ కళాశాలలో నానో టెక్నాలజీపై శనివారం సెమి నార్ నిర్వహించారు. ఇండియన్ ఇని స్టిట్యూట్ ఆఫ్ సైన్స్ అండ్ ఎడ్యుకేష నల్ రీసెర్చ్ తిరువనంతపురం విశ్వవిద్యాలయానికి చెందిన డాక్టర్.కె.రా జేంద్ర ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. కళాశాల చైర్మన్ పసుమర్తి వెంకటేశ్వరరావు, కళాశాల ప్రిన్సిపల్ నాగేంద్రబాబు పాల్గొన్నారు.

## భవన కార్మికుల పెండింగ్ బిల్లులు విడుదల చేయాలి

**ప్రజాశక్తి-నందిగామ :** రాష్ట్ర వ్యాప్తంగా పెండింగ్‌లో ఉన్న భవన నిర్మాణ కార్మికుల పెండింగ్ బిల్లులు విడుదల చేయాలని నందిగామ బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ గౌరవ అధ్యక్షులు షేక్ పిథాన్ మేస్త్రీ, యూనియన్ అధ్యక్షులు తురక రామస్వామి, కార్యదర్శి మద్దుల దుర్గారావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. నూతన సంవత్సర సందర్భంగా వారు ప్రజాశక్తితో మాట్లాడుతూ భవన నిర్మాణ కార్మికులకు ఇసుక కొరత వల్ల కార్మికులకు పనులు లేక అనేక ఆర్థిక ఇబ్బందులకు గురౌతున్నారని పేర్కొన్నారు. సిమెంటు, ఇనుము ధరలు ఆకాశానికి అంటుతున్నాయని, ప్రభుత్వం ఉచితంగా ఇసుక ఇవ్వాలని డిమాండ్ చేశారు. భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డు లో ఉన్న కోట్లాది రూపాయల నిధులు పక్కదారి పట్టించకుండా కార్మికుల సంక్షేమ పథకాలు అమలు చేయాలని కోరారు.భవన నిర్మాణం కార్మికులకు ప్రభుత్వం రూ.10 వేలు చొప్పున వేయాలని డిమాండ్ చేశారు. కార్మికుల కు ప్రమాధ భీమా ద్వారా నష్ట పరిహారం రూ.5 లక్షలు,గాయపడితే రూ.2 లక్షలు, కార్మికుల పెళ్ళి కానుక లక్ష రూపాయలు, ప్రసూతి క్రింద రూ.50 వేలు చొప్పున పరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. నందిగామ బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ ద్వారా వద్ధాప్యంలో ఉన్న భవన నిర్మాణ కార్మికులకు రూ.200 చొప్పున 35 మందికి అందజేస్తున్నామని, పెళ్ళి కానుక కింద రూ.5,116 చొప్పున ఇస్తున్నామని తెలిపారు.

## ధాన్యం కొనుగోలును వేగవంతం చేయాలని వినతి

**ప్రజాశక్తి - రెడ్డిగూడెం :** రెడ్డిగూడెం మండల పరిధిలోని ధాన్యం కొనుగోలు నత్త నడతన సాగుతుందని, కాబట్టి అధికారులు చొరవ తీసుకొని ధాన్యం కొనుగోలను వేగవంతం చేయాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం రెడ్డిగూడెం మండల కమిటీ ఆధ్వర్యంలో తహసీల్దార్ పాల్‌కు శనివారం మెమోరాండం అందించారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం కృష్ణా జిల్లా కమిటీ సభ్యులు ఎం మాధవరెడ్డి మాట్లాడుతూ ప్రస్తుత పరిస్థితుల్లో అకాల వర్షం పడితే రైతులకు తీవ్రంగా నష్టపోయే ప్రమాదం ఉండదని కనుక అధికారులు స్పందించి గోనెసంచులు సరఫరా చేయటంతో పాటు, లారీ సప్లై కూడాను వెంటనే ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. రైతు సంఘం మండల కార్యదర్శి బొల్లారెడ్డి మోహన్ రెడ్డి, అధ్యక్షులు గోగులమూడి అప్పిరెడ్డి, రైతు సంఘం నాయకులు ఉయ్యూరు కృష్ణారెడ్డి, రైతు వెంకటరెడ్డి పాల్గొన్నారు.

# యుటిఎఫ్ నూతన కార్యవర్గం ఎన్నిక



**ప్రజాశక్తి-జగ్గయ్యపేట :** పట్టణంలోని టీచర్స్ కోఆపరేటివ్ సొసైటీ కార్యాలయంలో యుటిఎఫ్ జగ్గయ్యపేట మండలం నూతన కౌన్సిల్ సమావేశం శుక్రవారం రాత్రి నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్నికల అధికారిగా అలవాల సుందరయ్య, ఎన్నికల పరిశీలకు లుగా పులి శ్రీనివాసరావు వ్యవహరించారు. గౌరవ అతిథులుగా ఎన్టీఆర్ జిల్లా ఉపాధ్యక్షులు ఎం కష్ణయ్య, జిల్లా కోశాధికారి మహేశ్వర వెంకటేశ్వర హాజరయ్యారు. అనంతరం నిర్వహించిన ఎన్నికలలో యుటిఎఫ్ జగ్గయ్యపేట మండల శాఖ అధ్యక్షులుగా జి ప్రవీణ్ కుమార్, ప్రధాన కార్యదర్శిగా అల్లక నరసింహారావు, గౌరవ అధ్యక్షులుగా ఎం రమణ, సహ ఉపాధ్యక్షులుగా జి ముక్తేశ్వరరావు, భాగ్యలక్ష్మి, కోశాధికారిగా టి ప్రసాద్ బాబు, కార్యదర్శులుగా ఎండి మున్నీర్ పాషా, వివి సుబ్బారావు, జివిటి రాజశేఖర్, ఎం దేవానందం, కే సాయి శ్రీనివాసరావు, ఎస్వీ నిర్మల, టీవీ సుజాత, పి ఆంద్రయ్య, ఎం పరమేశ్వరరావు, పి దుర్గాప్రసాద్, డి రత్నప్రసాద్ లు ఎన్నికయ్యారు. జిల్లా కౌన్సిల్ సభ్యులుగా కే హనుమంతరావు, విసిహెచ్ వెంకటేశ్వర్లు, జి పల్లవి, టి జయసుధ, జే సదానంద్, ఎల్వి సత్యనారాయణ, ఎస్ గంగాధర్ రావు, సి హెచ్ ఎస్ ఎన్ మూర్తి ఎన్నికయ్యారు. ఆడిటర్ గా డి విద్యాసాగర్ ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో సభ్యులు చంద్రశేఖర్, వెంకటరత్నం, బెనర్జీ వెంకటేశ్వర్లు నాగులమీరా తదితర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## రైతువాణి క్యాలెండరు, డైరీ ఆవిష్కరణ

**ప్రజాశక్తి-గంపలగూడెం :** రైతు వాణి, డైరీలతో రైతులకు అనేక మెలకువలు తెలియజేస్తుందని, తద్వారా మేలురకమైన పంటలు పండించేందుకు, సస్యరక్షణ చర్యలు తీసుకునేం దుకు వీలు కలుగుతుందని ఆంధ్రప్రదేశ్ జిల్లా రైతు సంఘం అధ్యక్షులు మద్ది రెడ్డి వెంకట్ రెడ్డి తెలిపారు. శనివారం తోటమూలలో గల స్థానిక రైతు సంఘం కార్యాలయం వద్ద రైతు వాణి డైరీ, కేలండర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మద్ది రెడ్డి మాట్లాడుతూ గ్రామాల్లో వీటిని విస్తతంగా పంపిణీ చేయాలని కోరారు. మండల రైతు సంఘం అధ్యక్షుడు గుంటుపల్లి వీరభద్రం, సహాయ కార్యదర్శి చెరుకు వీరారెడ్డి, కౌలు రైతులు సంఘం జిల్లా అధ్యక్షుడు గువ్వల సీతారామిరెడ్డి , మీసాల గోపాలరావు పాల్గొన్నారు.

# విద్యార్థులకు ట్యాబ్‌ల పంపిణీ

**ప్రజాశక్తి - వన్‌టౌన్ :** వైఎస్‌ఆర్ కాంగ్రెస్ పార్టీ అధికారం చేపట్టిన నాటి నుంచి వైద్య, విద్య రంగాలకు పెద్ద పేట వేస్తున్నట్లు 53 వ డివిజన్ కార్పొరేటర్ మహదేవ్ అప్పాజీరావు తెలిపారు. ప్రభుత్వ విద్యాశాఖ ఆధ్వర్యంలో 8వ తరగతి విద్యార్థులకు అందిస్తున్న ట్యాబ్‌లను ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని పంపిణీ చేశారు. ప్రధానోపాధ్యాయుడు కంచర్ల శ్రీనివాసరావు అధ్యక్షతన నిర్వహించిన ఈ కార్యక్రమంలో విద్యార్థుల నుద్దేశించి ఆయన మాట్లాడుతూ నాడు నేడు కార్యక్రమం ద్వారా ప్రభుత్వ పాఠశాలల దశ దిశ మారిందన్నారు. 116 మంది విద్యార్థులకు ఆయన ట్యాబ్‌లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సీనియర్ ఉపాధ్యాయులు జే. ఆనంద్ కుమార్, చిట్ట రాజశేఖర్, తెలుగు ఉపాధ్యాయులు కోమాండూరి కష్ణ తదితరులు పాల్గొన్నారు. **ప్రజాశక్తి-జగ్గయ్యపేట :** మండలంలోని వేదాద్రి గ్రామంలో ఉన్నత పాఠశాలలో 8 ఎనిమిదో తరగతి చదివే విద్యార్థులకు శనివారం బైజుస్ కంటెంట్‌తో ఉన్న టాబ్స్ లను గ్రామ సర్పంచ్ గుడారు పేరయ్య, విద్యా కమిటీ వైస్ చైర్మన్ ఆనంగి గంటయ్య, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు నిర్మల వాణి చేతులు మీదగా విద్యార్థులకు అందజేశారు. మాజీ జెడ్పిటిసి చల్లా దుర్గ వైకుంఠ రావు తదితరుల పాల్గొన్నారు. **ప్రజాశక్తి-ఇబ్రహీంపట్నం :** జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మూలపాడులో 8వ తరగతి విద్యార్థులకు శుక్రవారం ట్యాబుల పంపిణీ కార్యక్రమం పాఠశాల ప్రధానోపాధ్యాయిని కెఎన్‌జే లక్ష్మీ అధ్యక్షతన ఘనంగా జరిగింది. పాఠశాలలో 158మంది విద్యార్థిలకు శాంసంగ్ ట్యాబులు బైజూస్ కంటెంట్ ఇన్‌స్టాల్ చేసి అందించారు. ట్యాబులతోపాటుగా 10వ తరగతి వి ద్యార్థులకు జిల్లా పరిషత్ వారిచే రూపొందించబడిన పబ్లిక్ పరీక్షల స్టడీ మెటీరియల్‌ని 217 మందికి అందజేశారు. ఇబ్రహీంపట్నం ఎంపిపి పాలడుగు జ్యోత్స్న మూలపాడు సర్పంచ్ చింతల భూలక్ష్మి, మూలపాడు ఎంపిటీసి గొట్టుముక్కల రాధ, కేతనకొండ ఎంపిటిసీ కొమ్మూరు బాల, మండల అభివృద్ధి అధికారి రామకృష్ణ నాయక్, మండల విద్యాశాఖాధికారి సిహెచ్ పుష్పలత పాల్గొన్నారు. **ప్రజాశక్తి వత్సవాయి :** ప్రభుత్వ పాఠశాలలు కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా అభివృద్ధి చెందాలనే లక్ష్యంతో విద్యాభివృద్ధి కోసం ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి కోట్లాది రూపాయలు ఖర్చు చేస్తున్నట్లు జడ్పిటిసి ఏసు పోగు దేవమని అన్నారు. మండల కేంద్రమైన వత్సవాయి జిల్లా పరిషత్ హై స్కూల్ నందు 8వ తరగతి చదువుతున్న విద్యార్థులకు ట్యా బ్ లను పంపిణీ చేశారు. తహసీల్దార్ వైకుంఠరావు, ఎండిఓ ఎస్వీ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



ట్యాబ్‌లు అందుకున్న విద్యార్థినిలతో కార్పొరేటర్ అప్పాజీరావు, పాఠశాల యాజమాన్యం

ప్రజాశక్తి

జిల్లా వార్తలు 3

ఆదివారం 1 జనవరి 2023

# ఐక్య ఉద్యమాలతోనే కార్మిక హక్కుల సాధన : సిఐటియు


గుడివాడలో


గుడ్లవల్లేరులో


అవనిగడ్డలో


పెడనలో

**ప్రజాశక్తి-అవనిగడ్డ**

సంఘటిత, అసంఘటిత రంగాల్లో పనిచేస్తున్న కార్మికులంతా ఐక్యంగా ఉద్యమిస్తేనే కార్మికుల హక్కులు, చట్టాలను కాపాడుకోగలుగుతామని సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు అజయ్ కుమార్ సూచించారు. ఈ నెల 2 నుంచి 4వ తేదీ వరకూ భీమవరంలో జరిగే సిఐటియు 16వ రాష్ట్ర మహాసభలను పురస్కరించుకొని ప్రచార జాత శనివారం చేరుకుంది. వివిధ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో బస్టాండ్ సెంటర్లో ఏర్పాటుచేసిన సమావేశంలో అజయ్ కుమార్ మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం కార్మిక చట్టాలను రద్దుచేసి వారి హక్కులను హరించే లేబర్ కోడ్లను తీసుకొచ్చేందుకు ప్రయత్నం చేస్తోందన్నారు. దీని ద్వారా కార్మికులు పోరాడి సాధించుకున్న హక్కులను కోల్పోయే పరిస్థితి ఏర్పడిందన్నారు. సీఐటీయూ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు రమాదేవి మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కార్మిక చట్టాలను రద్దుచేసి అప్రజాస్వామికంగా వ్యవహరిస్తున్నాయన్నారు. ఈ సందర్భంగా ప్రజానాట్యమండలి వారు ఆలపించిన అభ్యుదయ గీతాలు విశేషంగా ఆకట్టుకున్నాయి.. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కార్యవర్గ సభ్యులు ఎం పోలి నాయుడు, జిల్లా ఉపాధ్యక్షుడు ఎం.డి కరిముల్లా, బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి కంచర్లపల్లి వేణుగోపాలరావు, జిల్లా ఉపాధ్యక్షులు అన్నపరెడ్డి నాగేశ్వరరావు, సిఐటియు అవనిగడ్డ మండల శాఖ అధ్యక్ష కార్యదర్శులు యాసం శ్రీనివాసరావు, ఎన్ అర్జున్‌రావు, అంగన్వాడీ యూనియన్ నాయకులు అన్నపురెడ్డి నాగమణి, ఆశా వర్కర్స్ యూనియన్ నాయకులు వెంకటలక్ష్మి, పంచాయతీ వర్కర్స్ యూనియన్ నాయకులు ఎక్కటి శ్రీనివాసరావు, ఎర్రంశెట్టి ఆదినారాయణ, ప్రజా సంఘాల నాయకులు పాల్గొన్నారు. **గుడ్లవల్లేరు :** సిఐటియు ఆధ్వర్యంలో గుడ్లవలేరు ప్రధాన సెంటర్లో శనివారం జాతను నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐటియు నాయకులు ఆర్‌సిపి రెడ్డి మాట్లాడారు. రాష్ట్ర నాయకులు మాట్లాడారు. సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని డిమాండ్‌చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం, సిఐటియు, ప్రజా సంఘాల నాయకులు పాల్గొన్నారు. గుడివాడ: కార్మిక చైతన్య యాత్ర వచ్చిన సందర్భంగా గుడివాడలోజరిగిన సభలో సిఐటియు రాష్ట్ర కార్యదర్శి అజయ్, మధ్యాహ్న భోజన కార్మికుల రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రమాదేవి మాట్లాడారు. సిఐటియు జిల్లా అధ్యక్షుడు సి. హెచ్ రవి, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ఆర్‌సిపి రెడ్డి, రేపాని కొండ, సిఐటియు పట్టణ కార్యదర్శి లక్ష్మణరావు, తదితరులు పాల్గొన్నారు. **పెడన :** ఈనెల రెండవ తేదీన భీమవరంలో జరగనున్న కార్మిక చైతన్య యాత్ర సిఐటియు 16వ రాష్ట్ర మహాసభ జయప్రదం కోసం డిసెంబర్ 28న కుప్పంలో ప్రారంభమైన జాతా శనివారం పెడన వచ్చింది. నుండి భీమవరం వరకు జరుగుతున్న జాత కార్యక్రమంలో భాగంగా సిఐటియు రాష్ట్ర నాయకురాలు రమాదేవి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో పెడన సిఐటియు నాయకులు పంచల నరసింహారావు గోరు రాజు వాసా గంగాధరం ఆశ వర్కర్లు తదితరులు పాల్గొన్నారు..

## సాయి దుర్గకు అభినందనలు

**ప్రజాశక్తి-చల్లపల్లి**

విద్యార్థినీ విద్యార్థులు విద్యతో పాటు క్రీడల్లో కూడా రాణించాలని స్థానిక విజయ క్రాంతి జూనియర్ ప్రిన్సిపాల్ దుట్టా శివరామ ప్రసాద్ ప్రసాద్ అన్నారు. శుక్రవారం కళాశాల ఆవరణలో జాతీయ స్థాయి క్రీడా పోటీలు ఎన్నికైన సాయి దుర్గను అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 23,22 తేదీల్లో విశాఖపట్నంలో జరిగిన రాష్ట్రస్థాయి త్రో బాల్ పోటీల్లో తమ కళాశాలకు చెందిన ఇంటర్ విద్యార్థి సాయి దుర్గ అత్యుత్తమ ప్రతిభ కనబరిచి జాతీయ స్థాయి పోటీల్లో ఎన్నికైనట్లు ఆయన తెలిపారు. విద్యార్థినుల్లోని ప్రతిభను గుర్తించి తల్లిదండ్రులు ప్రోత్సహిస్తే అన్ని రంగాల్లో రాణించగలరన్నారు. ఈ సందర్భంగా శివరామ ప్రసాద్, కళాశాల పిఇటి ప్రేమ్ బాబు, ఇతర అధ్యాపక బృందం సాయిదుర్గను ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ శివరామ ప్రసాద్ మాట్లాడుతూ విద్యార్థులు చదువుతోపాటుగా క్రీడల్లోనూ రాణించాలని కోరారు. గతంలో కూడా అనేకమంది తమ కళాశాలకు చెందిన విద్యార్థిని విద్యార్థినిలు రాష్ట్రస్థాయి పోటీల్లో విజయం సాధించటం తమకు గర్వకారణంగా ఉందన్నారు. జాతీయస్థాయిలో కూడా ఉత్తమ ప్రతిమ కనబరిచి పేరు ప్రఖ్యాతలు సాధించాలని సాయి దుర్గకు అభినందనలు తెలిపారు.

## డ్రెయినేజీ సౌకర్యం కల్పించాలని వినతి

**ప్రజాశక్తి-ఉయ్యూరు**

తమ గ్రామంలో డ్రెయినేజీ సౌకర్యం కల్పిచాలని కోరుతూ ఉంగుటూరు మండలంలోని కడవకొల్లు గ్రామ పరిధి వీరవల్లి గ్రామానికి చెందిన మహిళలు విజ్ఞప్తిచేశారు. ఈ మేరకు పెనమలూరు శాసనసభ్యులు కొలుసు పార్ధసారధిని కలిసి వినతిపత్రాన్ని అందజేశారు. డ్రెయినేజీ వ్యవస్థ సరిగా లేకపోవటంతో మురుగునీరు పోయే సౌకర్యం లేక ఇబ్బంది పడుతున్నామనీ, ఇళ్ల చుట్టూ మురుగునీరు నిలిచి దోమలు నానాటికీ వృద్ధి చెందుతున్నాయని ఆవేదన వ్యక్తంచేశారు. ప్రీఏసీఎస్ చైర్పర్సన్ జొన్నలగడ్డ తాతా నరేశ్ బాబు, సర్పంచ్ మంగినేని, ఎంపీటీసీ రాజబాబు, ఎంపీడీవో విమాదేవి తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఉద్యోగుల సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ

**ప్రజాశక్తి కలక్టరేట్ (కృష్ణా)**

ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం కృష్ణా జిల్లా సంఘం ముద్రించిన 2023 క్యాలండర్‌ను జిల్లా కలెక్టర్ శనివారం ఆయన ఛాంబర్‌లో ఆవిష్కరించారు. ఈ కార్య క్రమంలో



డిఆర్‌ఓ ఎం. వెంకటేశ్వర్లు, సంఘ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు పి రాము, తోట వరప్రసాద్ , జిల్లా ఉపాధ్యక్షులు వి సీతారామయ్య ,జి శ్రీనివాసరావు, సురేష్ నాయక్ ,శివరామకష్ణ ,సాయిరాం నాయక్, అసోసియేట్ ప్రెసిడెంట్ శ్యామ్, జాయింట్ సెక్రటరీ ఎస్వీ రామారావు, బాలాజీ మరియు ఆగ్రి కల్చర్ అసిస్టెంట్స్ అసోసియేష న్ కష్ణా జిల్లా అద్యక్షులు బాలాజీ మరియు మచిలీపట్నం కార్యవర్గ సభ్యులు శాంత, సలీం, సముద్రేశ్వరరావు, రాంప్రసాద్, జివిడిఎన్ ప్రసాద్ ఉన్నారు.

## సూర్య ప్రకాశరావు మృతి

**ప్రజాశక్తి-అవనిగడ్డ**

మండల పరిధిలోని రామచంద్రపురం గ్రామానికి చెందిన మోదుమూడి వెంకట సూర్య ప్రకాశరావు(68) శనివారం ఉదయం మృతి చెందారు. ఆయన కుటుంబ సభ్యుల్లో కొందరు స్వాతంత్ర్యం కోసం ఆరోజుల్లో జరిగిన జాతీయ, కమ్యూనిస్టు ఉద్యమాల్లో పాల్గొన్నారు. సూర్యప్రకాశరావు చిన్ననాటి నుంచి అభ్యుదయ భావాలు అలవర్చుకున్నారు. సూర్యప్రకాశరావు(తాతయ్య) అందరితో కలివిడిగా ఉండేవారు. అవనిగడ్డలో కాకతీయ స్టడీ సర్కిల్ ఏర్పాటు చేసి ఎందరినో విద్యావంతులుగా తీర్చిదిద్దారు. ఆయన వద్ద విద్యాభ్యాసం చేసిన వారు చాలామంది ఉన్నత స్థితిలో ఉన్నారు. వ్యక్తిత్వ వికాసం, తోటి వారికి సహాయపడటంపై అనేక ప్రసంగాలు చేసి అనేకమందిని చైతన్యపర్చారు. ప్రకాశరావు పెదనాన్న అమరజీవి మోదుమూడి శ్రీహరిరావు నుంచి అలవర్చుకున్న కమ్యూనిస్టు భావాలతో కడవరకు జీవించారు. సూర్య ప్రకాష్ మతికి పలువురు సంతాపం తెలిపారు.

## డిగ్రీ కళాశాలలో స్వచ్ఛభారత్

**ప్రజాశక్తి-అవనిగడ్డ**

అవనిగడ్డ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జాతీయ సేవా పథకం ఆధ్వర్యంలో స్వచ్ఛభారత్ కార్యక్రమం నిర్వహించారు. 2022 సంవత్సరానికి ముగింపు పలుకుతూ కళాశాల ఆవరణలో పిచ్చి మొక్కలు తీసివేయడం, మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించారు. జాతీయ సేవా పథకం విద్యార్థిని విద్యార్థులు ఈ కార్యక్రమంలో చురుగ్గా పాల్గొని కార్యక్రమాన్ని నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ డి ఉమారాణి ఆదేశాల మేరకు ఈ కార్యక్రమం నిర్వహించినట్టు ఎన్ఎస్ఎస్ పోగ్రామ్ ఆఫీసర్ ఏ వీర కుమారి తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ కె వి శాంతకుమారి పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో కళాశాల సిబ్బంది అధ్యాపకులు పాల్గొన్నారు.

## ఆకట్టుకున్న విద్యార్థుల సృజనాత్మక కళా ప్రదర్శన


ప్రదర్శనను తిలకిస్తున్న అర్ఐఒ, ప్రిన్సిపల్ తదితరులు



**గన్నవరం** : విద్యార్థులు ఎంతో సృజనాత్మకత జోడించి పనికిరాని వస్తువులతో కళాఖండాలు తయారు చేయడం గొప్ప విషయమని ఇంటర్మీడియట్ బోర్డు ఆర్ఐఓ పి. రవికుమార్ అన్నారు. శనివారం గన్నవరం మండలం విమానాశ్రయం ఎదురుగా ఉన్న వికేఆర్ కళాశాలలో ఇంగ్లీష్ డిపార్ట్‌మెంట్ ఆధ్వర్యంలో 'విద్యార్థుల సృజనాత్మక కళా ప్రదర్శన'ను ఆర్ఐఒ ప్రారంభించి సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు చదువుతోపాటు క్రీడా, సాంస్కృతిక రంగాల్లో రాణించాలన్నారు. విద్యార్థుల్లో ఉన్న సృజనాత్మక శక్తులను వెలికితీయటానికి కృషిచేయాలన్నారు. చదువుకున్న కళాశాలకు, పుట్టిన ఊరుకు పేరు తేవడం లక్ష్యంగా పెట్టుకోవాలని విద్యార్థులకు సూచించారు. కళాశాల ప్రిన్సిపాల్ డి. శ్రీనివాసరావు మాట్లాడుతూ విద్యార్థులు చదువుకే ప రి మి త ం కాకూడదన్నారు. విభిన్న రంగాల్లో రాణించేలా విద్యార్థులను ప్రోత్సహిస్తున్నామని తెలిపారు. పనికి రావని పారవేసిన వస్తువులైన పేపర్లు, అట్ట ముక్కలు, ఖాళీ వాటర్ బాటిళ్లు, కలర్ పేపర్లు తీసుకొచ్చి అద్భుతమైన కళాఖండాలుగా తయారుచేసి ఎగ్జిబిట్ చేసిన విద్యార్థులను ప్రత్యేకంగా అభినందించారు. ఇంగ్లీషు అధ్యాపకులు తేజో కుమారి, జనని, కామర్స్ డిపార్ట్మెంట్ హెడ్ జ్యోతి, నాగరాణి, అధ్యాపకులు నవీన్, స్వాతి, రాజేశ్వరి, యమున, పూర్వ విద్యార్థుల సంఘం అధ్యక్షులు ఎం వి ఎల్ ప్రసాద్, కార్యదర్శి మురళీకృష్ణ, సభ్యులు రాంబాబు తదితరులు పాల్గొన్నారు. ఎగ్జిబిషన్లో ఎస్.కె సల్మా, అప్సానా, అనురాధ, హరిప్రియ, జ్యోతి, వేదశ్రీ, ఆశ, రఘు, బీబీ, రేణుక, జ్యోతిమ్మ, కార్తీక్‌లు తమ కళాఖండాలను ప్రదర్శించారు.

## పంచాయతీలను నిర్వీర్యం చేస్తున్న ప్రభుత్వం : మండలి

**అవనిగడ్డ :** రాష్ట్రంలో ముందెన్నడూ లేని విధంగా గ్రామపంచాయతీ సర్పంచ్‌లుగా ఎందుకు ఎన్నికయ్యామా అని రాష్ట్రంలో సర్పంచులు బాధపడే పరిస్థితులు నేడు దాపురించాయని మాజీ ఉపసభాపతి మండలి బుద్ధ ప్రసాద్ అన్నారు. రాష్ట్ర పంచాయతీల సర్పంచ్‌ల సంఘం నూతన కార్యదర్శిగా ఎన్నికైన మండలి ఉదయభాస్కర్, ఆర్గనైజింగ్ సెక్రటరీగా ఎన్నికైన ముప్పలనేని రవిలను బుద్ధ ప్రసాద్ తన కార్యాలయం వద్ద శనివారం సత్కరించారు. జిల్లా పార్టీ ఉపాధ్యక్షులు మండల వెంకట్రావు, జిల్లా అధికార ప్రతినిధి కొల్లూరి వెంకటేశ్వరరావు, జిల్లా తెలుగు మహిళా అధ్యక్షురాలు తలసిల స్వర్ణలత, కార్యదర్శి పైడిపాముల కృష్ణకుమారి, అవనిగడ్డ నియోజకవర్గం అధ్యక్షురాలు బండే కనకదుర్గ, కోడూరు మండల పార్టీ అధ్యక్షులు బండే శ్రీనివాసరావు, మోపిదేవి మండల పార్టీ అధ్యక్షులు నడకుదుటి జనార్ధన్ పాల్గొన్నారు.

# ఎన్‌టిఆర్ జిల్లాను అగ్రగామిగా నిలిపేందుకు కృషి

## ● కలెక్టర్ ఎస్.డిల్లీరావు

**ప్రజాశక్తి-విజయవాడఅర్బన్** : జిల్లాను అన్ని రంగాల్లోనూ అగ్రగామిగా నిలిపేందుకు ప్రణాళికా బద్ధంగా ముందుకు వెళుతున్నామని, ఇందుకు ప్రతీ ఒక్కరి సహకారం అవసరమని జిల్లా కలెక్టర్ ఢిల్లీ రావు అన్నారు. నూతన సంవత్సరాన్ని పురస్కరిం చుకుని శనివారం జిల్లా కలెక్టర్ ఢిల్లీ రావు మీడియా ప్రతిని ధులతో అయన కార్యాలయంలో ఇష్టాగోష్టి నిర్వహిం చారు. మీడియా ప్రతినిధులతో అయన మాట్లాడుతూ జిల్లాల పునః వ్యవస్థీకరణ నేపథ్యంలో ఏర్పడిన ఎన్‌టిఆర్ జిల్లాను అభివద్ధి పథంలో నిలిపేందుకు అధికారులు, ఉద్యోగులు, ప్రజాప్రతినిధుల సహకారంతో తనవంతు కషి చేస్తున్నానన్నారు. ఈ ఏడాది నిర్దేశించుకున్న లక్ష్యాలను సాదించ గలిగామన్నారు. ఇందులో ప్రజా ప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు, ఉద్యోగులు, మీడియా ప్రతి నిధులు అందించిన సలహాలు, సూచనలు తనకెంతగానో ప్రేరణ కల్పించామన్నారు. ఇదే స్ఫూర్తితో రానున్న నూతన సంవత్సరం మరింత అభివద్ధి పథంలో జిల్లాను అగ్రగామిగా నిలిపేందుకు సమిష్టిగా కషి చేస్తున్నా మన్నారు. గత ఏడాది అభివద్ధి సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతీ లబ్ధిదారునికీ చేరువు చేశామన్నారు. ప్రజాసమస్యల పరిష్కార వేదిక స్పందన ద్వారా ప్రజల సమస్యలను తెలుసుకుని వాటిని పరిష్కరిస్తు న్నామన్నారు. గ్రీవెన్స్ పై అర్జీదారుల అభిప్రాయాలను తెలుసుకుని వారి సంతప్తిని తెలుసుకుంటు న్నానన్నారు. 22ఏ కేసులకు సంబంధించి ప్రతీ శనివారం ప్రత్యేక డ్రైవ్ మేళా నిర్వహించి అర్జీదారులు, అధికారుల సమక్షంలో పరిష్కరిస్తున్నామని, ఇప్పటికే 22 కు పైగా కేసులను పరి ష్కరించామన్నారు. జిల్లాలో ప్రత్యేకంగా మహిళాభివద్ధి, శిశు సంక్షేమంపై ప్రత్యేక దష్టి పెట్టమని దీనిలో భాగంగా గర్భిణీ స్త్రీలు, బాలింతలు, చిన్నారులలో రక్తహీనతను నివారించి ఆరోగ్యకర సమాజాన్ని తీర్చిదిద్దు తున్నా మన్నారు. పర్యావరణ పరిరక్షణలో భాగంగా ఎలక్ట్రానిక్ వేస్ట్, వ్యర్థ పదార్థాల సక్రమ నిర్వహణ, రీ సైక్లింగ్ వంటి పలు కార్యక్రమాలను నిర్వహిస్తున్నా మన్నారు. ఏ కొండూరు కిడ్నీ వ్యాధులకు సంబంధించి సానుకూల దక్పథంతో ముందుకు వెళుతున్నామన్నారు. వ్యాధి తీవ్రత నిర్ధారించే క్రియాటిన్ స్థాయి 5 కన్నా ఎక్కువగా



మాట్లాడుతున్న కలెక్టర్ ఢిల్లీరావు

120 మందికి పైగా ఉన్నట్లు గుర్తించామన్నారు. వ్యాధికి ప్రధానంగా నీటిలో మెటల్ సిలికా, క్లోరైడ్ కారణం కావచ్చునని నిపుణులు సూచించారన్నారు. శుద్ధి చేసిన నీటిని టాంకర్ ల ద్వారా సరఫరా చేస్తున్నామని ఆనీటిని త్రాగునీటి అవసరాలతో పాటు వంటకు వినియోగించేలా ప్రజలకు అవగాహన కల్పించామని కలెక్టర్ ఢిల్లీ రావు అన్నారు. ఇష్టాగోష్టి కార్యక్రమంలో కలెక్టర్ తో పాటు జిల్లా ఉప కార్యనిర్వహక సమాచార ఇంజినీర్ యు. సురేంద్రనాథ్, జిల్లా సమాచార పౌరసంబంధాల అధికారి ఎస్. వి. మోహన్ రావు, సమాచార శాఖ ప్రచార సహాయకులు వేమూరి వర ప్రసాద్ లు ఉన్నారు.

## సిఐటియు రాష్ట్ర మహాసభ పోస్టర్ ఆవిష్కరణ




**ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ :** సిఐటియు 16వ రాష్ట్ర మహాసభలను విజయ వంతం చేయాలని కోరుతూ రాణిగారి తోటలోని సిఐటియు కార్యాలయం నందు శనివారం సాయంత్రం కరపత్రాల ఆవిష్కరణ కార్యక్రమం జరిగింది. ఈసందర్భంగా సిఐటియు హాకర్స్ నగర కార్యదర్శి చంద్రశేఖర్ మాట్లాడుతూ ఈనెల 2, 3, 4 తేదీలలో భీమవరం నందు సిఐటియు రాష్ట్ర మహాసభలు జరుగనున్నాయని తెలిపారు. రెండవ తేదీన జరిగే బహిరంగ సభలో ప్రతి ఒక్కరూ పాల్గొని విజయంతం చేయాలని కోరారు. రాష్ట్రంలో కార్మికుల పరిస్థితి ఆందోళనకరంగా ఉందన్నారు. సరైన పనులు లేక పని భద్రత లేక , కనీస వేతనాలు లేక, కుటుంబం నడవక అనేక ఇబ్బందులు పడుతున్నారన్నారు. దీనితో పాటు పెట్రోల్, డీజిల్, నిత్యావసర వస్తువులు రోజు రోజుకూ పెరిగిపోతున్నాయని ఈకారణంగా కార్మికులు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు పడాల్సిన పరిస్థితి ఉందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి పాదయాత్రలో కార్మికుల సమస్యలు పరిష్కరిస్తా మని హామి ఇచ్చారని నేటికీ నెరవేర్చలేదన్నారు. రాష్ట్ర మహాసభల్లో కార్మికులకు సమస్యలకు సంబంధించి అన్ని అంశాలను చర్చించనున్నట్లు తెలిపారు. ఈకార్యక్రమంలో ట్రాన్స్‌పోర్టు మోటార్ వర్కర్స్ యూనియన్ నాయకులు కందుకూరి వెంకటేశ్వరరావు, మోహన్‌రావు, ఈశ్వరరెడ్డి, రాజా ఈశ్వరరావు పాల్గొన్నారు.

## సిద్ధార్థ పాఠశాలలో నూతన సంవత్సర వేడుకలు



**ప్రజాశక్తి-ఎడ్యుకేషన్ :** మొగల్రాజపురం లోని వీరమా చనేని పద్దయ్య సిద్ధార్థ పాఠశాలలో నూతన సంవత్సర వేడుకలు ఘనంగా నిర్వహిం చారు. ఈ కార్యక్రమాన్ని ఒకటి రెండు తరగతుల చిన్నారులు ప్రదర్శిం చారు. అందులో భాగంగా నూతన సంవత్సర స్వాగత ప్రసంగం, జానపద, ఆధునిక నత్యాలు , భగవద్గీత శ్లోకాలు , భిన్నత్వంలో ఏకత్వాన్ని తెలిపే భారతీయ సాంప్రదాయ వేషధారణలు , వివిధ రకాల గీతాలు ఆలపించి ,అలరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సంచాలకులు మేడా సీతారామయ్య, ఉపసంచాలకులు రోజు మేరీ , ప్రధానో పాధ్యాయురాలు సిహెచ్ జయలక్ష్మి పాల్గొని రాత పరీక్షలో వివిధ పోటీలలో ప్రతిభ కనపరిచిన విద్యార్థులకు బహుమతులను అందజేశారు.

## నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన మేయర్, కమిషనర్



మేయరు



కమిషనర్

**ప్రజాశక్తి-విజయవాడ :** విజయవాడ నగర మేయర్ రాయన భాగ్యలక్ష్మి, నగర కమిషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్, డిప్యూటీ మేయర్లు బెల్లందుర్గ, అవుతు శ్రీశైలజ నగర ప్రజలకు నూతన సంవత్సర శు భాకాంక్షలు తెలిపారు. శనివారం వారు వేర్వేరుగా ప్రకటనలు విడుదల చేశారు. నూతన సంవత్సరం (2023)లో నగర ప్రజలందరూ శుఖసంతోషాలు, ఉల్లాసాలతో గడపాలని వారు ఆకాంక్షించారు. నగరాన్ని విజయబాటలో నడిపేందుకు, సంపూర్ణ సహాయ సహకారాలు అందించాలని వారు కోరారు. నగరాన్ని పరిశుభ్రంగా ఉంచడంతో పాటు జాతీయ స్థాయిలో ఉత్తమ అవార్డు సాధించడానికి ప్రజల సహకారం ఎంతో అవసరమన్నారు.

### ఎమ్మెల్యే విష్ణు నూతన సంవత్సర శుభాకాంక్షలు

విజయవాడ సెంట్రల్ నియోజకవర్గ ఎమ్మెల్యే మల్లాది విష్ణు నగర ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు . ఈమేరకు ఆయన శనివారం ఒక ప్రకటన విడుదల చేస్తూ... నూతన సంవత్సరంలో ప్రతి ఒక్కరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో, ఉల్లాసవంతమైనజీవితం గడపాలని ఎమ్మెల్యే ఆకాక్షించారు. నగరాభివృద్ధికి నూతన సంవత్సరంలో ప్రజలు సహకరించాలని కోరారు.

# పత్రికా రంగంలో 'ప్రజాశక్తి'కి ప్రత్యేక స్థానం

**ప్రజాశక్తి కంచికచర్ల :** పత్రికా రంగంలో రోజురోజుకు పోటీ పెరుగుతున్నా, ప్రజాశక్తి దినపత్రికకు సమాజంలో ప్రత్యేక స్థానం ఉన్నదని కంచికచర్ల ఇన్చార్జి ఎంపీడీవో కె బాల శంకర రావు అన్నారు. ప్రజాశక్తి 2023 క్యాలెండర్ ను స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో పలువురు సిబ్బంది తో శనివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సమాజంలో వేనూళ్ళుకున్న సమస్యలను వెలికితీసి, వాటి పరిష్కారానికి కథనాల రూపంలో సూచనలు చేయటంలో ప్రజాశక్తి పాత్ర కీలకమన్నారు. వామపక్ష అభ్యుదయ భావాలు కలిగిన ప్రజాశక్తి దినపత్రిక లో పనిచేసే సిబ్బంది ఎలాంటి ప్రలోభాలకు గురి కాకుండా పనిచేస్తూ సమాజ సేవలో పాలుపంచుకోవడం అభినందనీయమన్నారు. వార్తలు, కథనాల రూపంలోనే కాకుండా, ప్రత్యేక సంచికల రూపంలో సమాచారాన్ని ఎప్పటికప్పుడు ప్రజలకు చేరవేయటంలో ప్రజాశక్తి పోటీ పడుతుందన్నారు. 2023 క్యాలెండర్ రంగు రంగుల మల్టీ కలర్‌లో , పూర్తి సమాచారంతో తీసుకురావటం అభినందనీ యమన్నారు. ప్రజలు, అధికారులు ప్రజాశక్తి పత్రికను ఆదరించి, ప్రజలకు మరింత చేరువ చేసేందుకు అన్ని వర్గాల ప్రజలు సహకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో కంచికచర్ల విలేకరి లంకోజి నాగమల్లేశ్వరరావు, కంచికచర్ల, పరిటాల, మోగులూరు గ్రామ పంచాయతీ కార్యదర్శులు కనగాల రవికుమార్, యం కె మీర్జావలి, సుబ్రహ్మణ్యం, సిబ్బంది ఇల్లా సుబ్బారావు, యస్ కె నాగుల్ మీరా పాల్గొన్నారు.



క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న కంచికచర్ల ఇన్చార్జి ఎంపిడిఒ కె.బాల శంకరరావు

## విద్యార్థులకు ఎన్నికలపై అవగాహన

**ప్రజాశక్తి-జగ్గయ్యపేట :** పట్టణంలోని చేగు విద్యాలయంలో శనివారం విద్యార్థులకు ప్రెసిడెంట్ ఎలక్షన్స్ పట్ల అవగాహన కల్పించాలనే ఉద్దేశ్యంతో సోషల్ డిపార్ట్మెంట్ వారిచే మోడల్ ప్రెసిడెంట్ ఎన్నికలు నిర్వహించారు. ఈ ఎన్నికలలో ఆరుగురు విద్యార్థులు వివిధ పార్టీల అభ్యర్థులుగా ఈ ఎన్నికలలో నామినేషన్ వేసి ఎలక్షన్ లో పోటీగా నిలబడ్డారు. 6 వ తరగతి నుండి 10 వ తరగతి విద్యార్థులు ఓటింగ్ లో ఎంతో ఉత్సాహంగా పాల్గొన్నారు. పీపుల్స్ వెల్ఫేర్ పార్టీ అభ్యర్థి 10 తరగతి విద్యార్థి కె మోక్ష లక్ష్మీ నరసింహ విజయం సాధించాడు. డెమోక్రాటిక్ పార్టీ అభ్యర్థి వి యగ్నేశ్వర్ 2 వ స్థానం లో నిలిచాడు. ఈ కార్యక్రమాన్ని ప్రిన్సిపాల్ ఆర్ నరసింహారావు పర్యవేక్షించారు.

# ఘనంగా ఎస్ఎఫ్ఐ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**ప్రజాశక్తి-కంచికచర్ల :** విద్యారంగంలో విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం ఎస్ఎఫ్ఐ కృషి చేస్తుందని ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు గోపి నాయక్ అన్నారు. స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో యస్‌యఫ్ఐ 53 వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు శనివారం స్థానిక జిల్లా పరిషత్ హైస్కూల్ లో యస్ యఫ్ ఐ మండల కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా యస్ యఫ్ ఐ జెండా ఆవిష్కరించారు. అనంతరం గోపి నాయక్ మాట్లాడుతూ 1970 లో అధ్యయనం, పోరాటం అనే నినాదంతో ఆవిర్భవించిన యస్ యఫ్ ఐ విద్యారంగం సమస్యల పరిష్కారం కోసం పోరాడి సాధించిందన్నారు. ప్రస్తుతం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నూతన విద్యా విధానం పేరుతో విద్యారంగంలో అనేక సంస్కరణలు ప్రవేశపెట్టి, విద్యను పేదవానికి దూరం చేస్తున్నారన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న అమ్మ ఒడి, విద్యాదీవెన, ఫీజు రీయింబర్స్మెంట్, వసతి దీవెన అన్ని వర్గాల విద్యార్థులకు వర్తింపజేయాలని డిమాండ్ చేశారు. జీవో నెంబర్ 77 రద్ధ చేసి పీజీ విద్యార్థులకు కూడా వసతి దీవెన, ఇతర పథకాలు వర్తింపజేయాలని డిమాండ్ చేశారు. అనంతరం విద్యార్థిని, విద్యార్థులకు యస్ యఫ్ ఐ క్యాలెండర్ అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల శాఖ అధ్యక్షుడు జాన భాష, రాము, మాధవ, పాఠశాల ప్రధానోపాధ్యాయులు యస్ శ్రీనివాస్ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు **ప్రజాశక్తి - ఎడ్యుకేషన్ :** కృష్ణలంక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఎస్ఎఫ్ఐ 53వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు శనివారం సాయంత్రం ఘనంగా జరిగాయి.. ఈసందర్భంగా కృష్ణలంక జూనియర్ కళాశాల ఎస్ఎఫ్ఐ కమిటీ కార్యదర్శి రక్షిత, ఎస్ఎఫ్ఐ జెండాను ఆవిష్కరించారు. అనంతరం నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు విశేషంగా ఆకట్టుకున్నాయి. ఈసందర్భంగా ఎస్ఎఫ్ఐ ఎన్‌టిఆర్ జిల్లా కార్యదర్శి సి.హెచ్. వెంకటేశ్వరరావు మాట్లాడుతూ అధ్యయనం, పోరాటం అనే నినాదంతో 1970లో ఏర్పడిన ఎస్ఎఫ్ఐ విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలపై నిరంతరం పోరాటం చేస్తుందన్నారు. కేంద్ర ్రభుతంవరం జాతపీయ విద్యా విదానం పేరుతో ప్రభుత్వ విద్యారంగాన్ని నాశనం చేస్తుందని అన్నారు. విద్యారంగాన్ని కార్పొరేటీకరణ, కాషాయీకరణ చేస్తుందని దీనికి వ్యతిరేకంగా ఎస్ఎఫ్ఐ ఆందోళనలు నిర్వహిస్తుం దని అన్నారు. అలాగే విద్యా రంగ సమస్యలను పరిష్కరించాలని కోరారు. ఈకార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ తూర్పు నగర నాయకులు రిజ్వాన్, రాజకుమార్, కృష్ణలంక జూనియర్ కళాశాల కమిటీ సభ్యులు రక్షిత, లావణ్య, సాయికృష్ణ, సతీష్, ధరణి, భవ్యశ్రీ, అమృత, కావ్య, రోహిణి, చంద్రిక, జయశ్రీ, తనుశ్రీ, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు. **ప్రజాశక్తి-జగ్గయ్యపేట :** ఎస్ఎఫ్ఐ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా శనివారం పట్టణంలోని విశ్వభారతి డిగ్రీ కళాశాలలో జెండా ఆవిష్కరణ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. అనంతరం జిల్లా పరిషత్ బాయ్స్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకి ఆటలు పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షుడు ఎం.సోమేశ్వరరావు, జగ్గయ్యపేట మండల అధ్యక్షుడు కె.రాజు, కళ్యాణి ప్రత్యూష, విశ్వభారతి కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు.




కంచికచర్లలో..



విజయవాడలో...



జగ్గయ్యపేటలో...

# చిన్న మధ్యతరహా పరిశ్రమలకు ప్రోత్సాహం : కలెక్టర్



మాట్లాడుతున్న కలెక్టర్ పి.రంజిత్‌భాష

**ప్రజాశక్తి-కలెక్టరేట్ (కృష్ణా)**

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ పథకాల క్రింద పరిశ్రమలకు అందిస్తున్న పోత్సహకాలు అందిపుచ్చుకుని పరిశ్రమలు స్థాపించి జిల్లాలో పారిశ్రామికాభివృద్ధికి దోహదపడాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా సూచించారు. డిస్ట్రిక్ట్ ఇండస్ట్రీయల్ అండ్ ఎక్స్పోర్ట్ ప్రమోషన్ కమిటీ సమావేశం జిల్లా కలెక్టర్ అధ్యక్షతన శనివారం కలెక్టర్ చాంబర్‌లో జరిగింది. జిల్లాలో నూతనంగా స్థాపించిన పరిశ్రమలకు అనుమతులు ప్రోత్సహాకాలు మంజూరు సంబంధిత అంశాలపై ఈ సమావేశంలో చర్చించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ కృష్ణాజిల్లాలో పారిశ్రామికాభివృద్ధికి ఎన్నో అవకాశాలు ఉన్నాయన్నారు. బందరు పోర్టు అభివృద్ధికి ప్రభుత్వం అడుగులు వేస్తోందన్నారు. మరో వైపు అంతర్జాతీయ విమానాశ్రయం కలిగి ఉన్న జిల్లాలో ఎగుమతులు దిగుమతులకు చక్కని అవకాశాలు ఉన్నాయన్నారు. పరిశ్రమలు స్థాపించే వారికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ పథకాల క్రింద రాయితీలు ప్రోత్సహాలతో పాటు సింగిల్ విండో విధానంలో అనుమతులు మంజూరు చేస్తున్నామన్నారు. చిన్న మధ్యతరహా పరిశ్రమలు స్థాపించేందుకు జిల్లాలో ధరఖాస్తు చేసుకున్న 32 మందికి పెట్టుబడి సబ్సిడి క్రింద రూ.2.88 కోట్లు, పవర్ సబ్సిడీ, సేల్స్ ట్యాక్స్ సబ్సిడీ క్రింద రూ.9 లక్షలు మంజూరుకు కమిటీ ఆమోదం తెలిపింది.ప్రధాన మంత్రి ఎంప్లాయింమెంట్ గ్యారంటీ పథకం క్రింద 2022-23లో 63 యూనిట్లకు రూ.3.06 కోట్లు బ్యాంకుల ద్వారా రుణాలు మంజూరు చేయించగా వాటిల్లో 35 యూనిట్లు గ్రౌండింగ్ కాగా, మరో 24 మంది లబ్ధిదారులకు పరివర్తన్ ప్రొగ్రాం క్రింద బ్యాంకు రుణాలు అందించేందుకు, ప్రత్యామ్నయ జీవనోపాధి యూనిట్లు ఏర్పరచే చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. జిల్లాలో పారిశ్రామిక ప్రగతి సాధించేందుకు వివిధ రంగాలలో 3 పారిశ్రామిక క్లస్టర్లను గుర్తించామని, వీటి ఏర్పాటుకు అవసరమైన భూములు గుర్తించాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. అనంతరం ఈనెల 3,4 తేదీల్లో విశాఖలో ప్రభుత్వం నిర్వహిస్తున్న గ్లోబల్ ఇన్వెస్ట్మెంట్ సమ్మిట్ పోస్టర్ కలెక్టర్ విడుదల చేశారు. 2023 నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని కమిటీ సభ్యులతో కలసి కలెక్టర్ కేక్ కట్ చేసి నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సమావేశంలో జిల్లా పరిశ్రమల అధికారి ఆర్. వెంకట్రావు సభకు నివేదిక సమర్పించగా, ఎపి ఎంఎస్ఎంఈ డవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ జి. వరలక్ష్మీ, ఎపి ఐఐసి జన్ఎం కె.ఎస్. సీతారామ్, ముడా విసి బి. శివనారాయణ రెడ్డి. డిపివో ఎం వి, నాగేశ్వరనాయక్, సాంఘిక సంక్షేమశాఖ డిడి సరస్వతి, సిపిడిసిఎల్ ఈ ఈ భాస్కరరావు, దళిత్ ఇండియన్ చాంబర్స్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీస్ జిల్లా కో-ఆర్డినేటర్ ఎం. కిషోర్ పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోళ్లు వేగంగా జరిగేలా చూడాలి : రైతు సంఘం

**ప్రజాశక్తి-బంటుమిల్లి**

ధాన్యం కొనుగోళ్లు వేగంగా జరిగేలా చర్యలు తీసుకోవాలని ఎపి రైతుసంఘం కృష్ణాజిల్లా కార్యదర్శి గౌరిశెట్టి నాగేశ్వరరావు రాష్ట్రప్రభుత్వాన్ని డిమాండ్‌చేశారు. బంటుమిల్లిలోని రైతుసంఘం కార్యాలయంలో శనివారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. బంటుమిల్లి, కృత్తివెన్ను మండలాల్లో ధాన్యం కొనుగోళ్లు మందకొడిగా జరుగుతున్నాయన్నారు. ధాన్యం కొనుగోలులో జాప్యంతో రైతులు ఇబ్బందులకు గురౌతున్నారన్నారు. మండలాల పరిధిలో కాకుండా జిల్లాను కూడా యూనిట్‌గా తీసుకుని కొనుగోళ్లు జరిగేలా చర్యలు



మాట్లాడుతున్న గౌరిశెట్టి నాగేశ్వరరావు

తీసుకోవాలని డిమాండ్‌చేశారు. గన్నవరం, గుడ్లవల్లేరు, కోడూరు తదితర మండలాల్లోని రైతులు, కౌలు రైతులు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. రంగు మారిన ధాన్యాన్ని కూడా కొనుగోలు చేయాలని రైతులు ప్రభుత్వాన్ని కోరుతున్నారన్నారు. కొనుగోలు చేసిన ధాన్యానికి రైతుల అకౌంట్లో డబ్బులు జమయ్యేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్‌చేశారు. మిల్లర్ల వద్ద ధాన్యం కొనుగోలుకు గ్యారెంటీ లేకపోవడంతో కొనుగోళ్లు నిలిచిపోయాయని వివరించారు. వెంటనే ప్రభుత్వాధికారులు స్పందించి యుద్ధ ప్రాతిపదికన ధాన్యం కొనుగోలుకు చర్యలు తీసుకోవాలని కోరారు. రైతు భరోసాకేంద్రాల ద్వారా రైతులు వ్యవసాయానికి అవసరమైన ఎరువులు సరఫరా చేయాలని కోరారు. ఎపి రైతు సంఘం కత్తివెన్ను మండల అధ్యక్షులు పట్టపు ఏసుబాబు, కార్యదర్శి బుద్దున బాబీ, బంటుమిల్లి మండల అధ్యక్షులు మలిశెట్టి శివరామకృష్ణ, కార్యదర్శి లంకదాసుల అజయ్‌ఘోష్, సీనియర్ నాయకులు సుజ్ఞానం జనార్ధనరావు, సమ్మిట నాంచారయ్య తదితరులు పాల్గొన్నారు.

## వైసిపి కన్వీనర్ల నియామకం

**ప్రజాశక్తి-కోడూరు**

కోడూరు మండలం కోడూరు గ్రామపంచాయతీలో శనివారం స్థానిక ఎమ్మెల్యే సింహాద్రి రమేష్ బాబు, స్టేట్ సాహిత్య అకాడమీ చైర్మన్ నియోజకవర్గ పరిశీలకులు పిల్లంగోళ్ళ శ్రీలక్ష్మి, విజయవాడ సెంట్రల్ నియోజకవర్గ పరిశీలకులు కడవకల్లు నరసింహారావుల ఆధ్వర్యంలో సచివాలయ కన్వీనర్ లో నియామకం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సింహాద్రి రమేష్ బాబు మాట్లాడుతూ కోడూరు మండలంలో ఉన్న 11 సచివాలయాలలో సచివాలయానికి ముగ్గురు చొప్పున 33 మందిని సచివాలయాలకు 4 గురు చొప్పున మొత్తం 39 మంది సచివాలయ కన్వీనర్లను కోడూరు మండల వ్యాప్తంగా నియమించడం జరిగిందని వారు పని


మాట్లాడుతున్న సింహాద్రి రమేష్‌బాబు

చేయవలసిన విధివిధానాల గురించి, వాలంటీర్ల సమన్వయంతో ఎలా నడుచుకోవాలి అనే పనితీరును వివరించారు. నూతనంగా నియమితులైన సచివాలయ కన్వీనర్లను ప్రజాప్రతినిధులు అభినందించారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ సర్పంచ్ వెన్న షైనీ, జడ్పిటిసి యాదవరెడ్డి వెంకట సత్యనారాయణ సత్యనారాయణ, కోడూరు పిఎసిఎస్ అధ్యక్షులు పరిసే మాధవరావు, ఉల్లిపాలెం పిఎసిఎస్ చైర్మన్ కటకం కుటుంబరావు, వి.కొత్తపాలెం పిఎసిఎస్ చైర్మన్ కోసూరు రమేష్, వైసీపీ రైతు విభాగం కార్యదర్శి కొండవీటి వెంకటనారాయణ, వైస్ ప్రెసిడెంట్ ఇంకొల్లు మురళి, కోడూరు మండలం ఎంపీటీసీలు, వార్డ్ మెంబర్లు, కోడూరు మండలం ఇన్చార్జ్ ఎంపీడీవో నాగ రేవతి, ఎంఈఓ రామదాసు, గ్రామ వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

## నూతన ఐఎంఎ కార్యవర్గం ఎన్నిక

**ప్రజాశక్తి - మచిలీపట్నం అర్బన్**

ఇండియన్ మెడికల్ అసోసియేషన్ (ఐఎంఎ) మచిలీపట్నం శాఖ నూతన కార్యవర్గ సభ్యుల ఎన్నిక శనివారం స్థానిక ఐఎంఏ హాలులో నిర్వహించారు. అధ్యక్షులు డాక్టర్ కోకా వెంకట శివప్రసాద్, కార్యదర్శి డాక్టర్ యార్లగడ్డ బాలసుబ్రమణ్యం, కోశాధికారిగా డాక్టర్ ఎస్ గిరీష్ బాబు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. అనంతరం అసోసియేషన్ సభ్యులు కుటుంబాలతో నూతన సంవత్సర వేడుకలలో పాల్గొన్నారు.



## నాటుసారా రహిత జిల్లాకు సహకరించాలి

### కృష్ణాజిల్లా పోలీస్ సూపరింటెండెంట్ పి.జాషువా




**పజాశక్తి-కలెక్టరేట్ (కష్ణా)**

వివిధ ప్రభుత్వ పథకాల లబ్దిదారులకు సకాలంలో రుణాలను మంజూరు చేస్తూ బ్యాంకర్లు జిల్లా అభివృద్ధిలో భాగస్వామ్యం కావాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా అధికారులను కోరారు. శనివారం ఆయన స్పందన సమావేశ మందిరంలో డిస్ట్రిక్ట్ కన్జల్టేటివ్ కమిటీ సమీక్ష సమావేశంలో పాల్గొని ప్రభుత్వ పథకాలకు సంబంధించిన రుణాల మంజూరు పురోగతిపై బ్యాంకు అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రాధాన్యత రుణాలు లబ్దిదారులకు సకాలంలో అందే విధంగా కృషి చేయాలన్నారు. ప్రభుత్వ పథకాల లబ్దిదారులకు రుణాలను అందిస్తూ వారి అభివద్ధికి చేయూత నివ్వాలన్నారు. గృహ, వ్యవసాయ పంట రుణాలు, సున్నా వడ్డీ, జగనన్న తోడు, స్వయం సహాయక సంఘాలు, ప్రధాన మంత్రి ఎంప్లాయిమెంట్ జనరేషన్ పోగ్రాం, సూక్ష్మ, చిన్న మధ్యతరహా పరిశ్రమలకు రుణాలు వెంటనే మంజూరు అయ్యేలా చూడాలన్నారు. ఆయా బ్యాంకుల వద్ద ఉండిపోయిన లబ్దిదారుల పెండింగ్ ధరఖాస్తుల పరిష్కారానికి ప్రభుత్వ శాఖల అధికారులు ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని సూచించారు. జగనన్న తోడు పథకం క్రింద రుణం పొంది 10 నెలల లోపే సక్రమంగా చెల్లించిన వారికి రెండో దఫా రూ.11 వేలు రుణం మంజూరు అయ్యే విధంగా చూడాలన్నారు. జగనన్న ఇళ్లు, టిడ్కో గహాలకు రుణాల మంజూరును వేగవంతం చేయాలనానరు. ఈనెల ఏడో తేదీ కల్లా ఆయా రుణాల మంజూరుకు సంబంధించిన పెండింగ్ దరఖాస్తులను క్లియర్ చేయలన్నారు. ఈ సమావేశంలో ఎఫ్ఎస్ఐడీడీ, ఆర్‌బీఐ, ఎపీ రీజనల్ ఆఫీసర్ ఆర్.కె.హనుమకుమారి, ఇండియన్ బ్యాంకు జోనల్ మేనేజర్ సుధారాణి, ఎస్‌బిఐ రీజనల్ మేనేజర్ వి.వి. ఫణిరామ్ కుమార్, ఎల్డీఎం సాయిరామ్, టిడ్కో పివో బి.చిన్నోడు, ఇండస్ట్రీస్ జిఎం వెంకట్రావు, డిఆర్డీఎ పీడీ ప్రసాద్, ఇతర బ్యాంకుల అధికారులు తదితరులు పాల్గొన్నారు.


ప్రారంభంలో పాల్గొన్న నాయకులు, అధికారులు

## విద్యుత్ ఉపకేంద్రం ప్రారంభం

**ప్రజాశక్తి-మచిలీపట్నం రూరల్**

మచిలీపట్నం ఇనుకుదురు పేటలో రూ.2 కోట్ల వ్యయంతో 33/11 కె.వి ఉప కేంద్రాన్ని మచిలీపట్నం శాసనసభ్యులు పేర్ని వెంకట్రామయ్య (నాని) సహకారంతో నిర్మించారు. శనివారం ఈ కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ ఉప కేంద్రంతో స్థానిక ఇనుకుదురుపేట, రాజుపేట చింతగుంటపాలెం, దేశాయిపేట వాసులకు లోవోల్టేజ్ అంతరాయం సమస్యలు తీరనున్నాయి. ఈ కార్యక్రమంలో మేయర్ మోకా వెంకటేశ్వరమ్మ, పేర్ని కృష్ణమూర్తి, డిప్యూటీ మేయర్లు, కార్పొరేటర్లు, ఆపరేషన్ విజయవాడ సూపరింటెండెంట్ ఇంజనీర్ మురళీమోహన్, ఇఇ ఎం.భాస్కరరావు, మచిలీపట్నం డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ డి.వెంకట కృష్ణారెడ్డి, డి1 అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ జానిబాషా, కనస్ట్రక్షన్ ఇఇలు వసంతరావు, రవి కిషోర్, పాల్గొన్నారు.

## అర్హులందరికీ సంక్షేమ ఫలాలు అందించటమే లక్ష్యం

### పామర్రు శాసనసభ్యులు కైలే అనిల్‌కుమార్

**ప్రజాశక్తి-పమిడిముక్కల**

రాష్ట్రంలోని అర్హులందరికీ సంక్షేమ పథకాలు అమలు చేయటమే రాష్ట్రప్రభుత్వ ప్రధాన ధ్యేయమని పామర్రు శాసనసభ్యులు కైలే అనిల్‌కుమార్ అన్నారు. పమిడిముక్కల మండలంలోని పెనుమత్స గ్రామంలోని కళ్యాణమండపంలో శనివారం ఏర్పాటుచేసిన వైసిపి కన్వీనర్ల ఎంపిక సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. సిఎం వైఎస్ జగన్మోహనరెడ్డి అన్ని తరగతుల ప్రజల సంక్షేమానికి ప్రాధాన్యత ఇస్తున్నారని వివరించారు. పార్టీ ప్రతిష్ట కోసం ఫలాలను ప్రజల్లో తీసుకెళ్లడానికి కన్వీనర్లు కషి చేయాలన్నారు. అందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైసిపి మండల నాయకులు యలమంచిలి గణేష్, మారపాక మహేశ్, శౌంఠి వెంకటేశ్వరావు, పాతూరి చంద్రపాల్, కొడమంచిలి మహేష్, మండల పరిషత్ అధ్యక్షురాలు కాసాని వేదసుప్రజ తదితరులు పాల్గొన్నారు. అనంతరం మేడూరు ఉన్నత పాఠశాలలో పదో తరగతి విద్యార్థులకు స్టడీ మెటీరియల్‌ను పమిడిముక్కల జెడ్పీటీసీ సభ్యురాలు యేనుగు వెంకటరమణ కుమారి అందజేశారు. ఈ కార్యక్రమంలో కంబపు రాంబాబు, మేడూరు కోపరేటివ్ బ్యాంక్ అధ్యక్షులు మణుగూరు శ్రీనివాసరావు తదితరులు పాల్గొని నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.



సమావేశంలో మాట్లాడుతున్న కైలే అనిల్‌కుమార్

## మొదటి పేజీ తరువాయి



## విధుల్లో మున్సిపల్ కార్మికుడు దుర్మరణం

కుటుంబం ఇటీవలే కండ్రిక రాజీవ్‌నగర్‌కు మారింది. మృతుడి తల్లి దుర్గా కూడా విఎంసిలో స్వీపర్‌గా పనిచేస్తున్నారు. విధుల్లో ఉండగానే డ్రైవర్ దుర్మరణం పాలవ్వడంతో ఒక్కసారిగా ఈ ఘటన తోటి కార్మికుల్లో దావానంలా వ్యాపించింది. ఈఘటనపై విఎంసి అధికారులు, అధికార పార్టీ ప్రజాప్రనిధులు సరిగా స్పందించకపోవడంతో ఎక్సెల్‌ప్లాంట్‌తోపాటు వెహికల్ డిపోలోని డ్రైవర్లు, క్లీనర్లు, ఇతర కార్మికులు పెద్దఎత్తున ఘటన జరిగిన ఎక్సెల్‌ప్లాంట్ వద్దకు చేరుకున్నారు. వీరికి మద్దతుగా మున్సిపల్ కార్పొరేషన్ వర్కర్స్ అండ్ ఎంప్లాయీస్ యూనియన్ (సిఐటియు), సిఐటియు, సిపిఎం, టిఎన్‌టియుసి నేతలు, కార్యకర్తలు పెద్దఎత్తున ఆందోళనకు దిగారు. మృతి చెందిన కార్మికుడి కుటుంబానికి రూ.25 లక్షలు నష్టపరిహారంతోపాటు ఇల్లు, ఉద్యోగం ఇవ్వాలని, ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా నగరపాలక సంస్థ అధికారులు చర్యలు తీసుకోవాలని ఆందోళన చేస్తున్న కార్మికులు, నేతలు నిరసన తెలిపారు. ఈ సమయంలో పోలీసులకు, ఆందోళనకారులకు మధ్య తోపులాటలు, పెనుగులాటలు చోటుచేసుకున్నాయి. ఆందోళనకారులను, మద్దతుగా నిలిచిన నేతలను పోలీసులు అక్రమంగా అరెస్టు చేసి భవానీపురం, ఆర్‌ఆర్‌పేట పోలీస్టేషన్లకు తరలించారు. ఈ సమయంలో పోలీసు వాహనాన్ని కార్మికులు అడ్డుకున్నారు. అక్రమ అరెస్టులను వ్యతిరేకిస్తూ నినాదాలు చేశారు. అయినా పోలీసులు అరెస్టులను కొనసాగించారు. సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు సిహెచ్.బాబూరావు, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ గౌరవాధ్యక్షులు దోనేపూడి కాశీనాథ్, సిపిఎం సెంట్రల్ సిటీ కార్యదర్శి భూపతి రమణారావు, సిఐటియు సెంట్రల్ సిటీ అధ్యక్షులు కె.దుర్గారావు, కెవిపిఎస్ నగర నాయకులు చింతల శ్రీను, టిఎన్‌టియుసి నాయకులు గొట్టిముక్కల రఘుతోపాటు పలువురు నాయకులను పోలీసులు అరెస్టు చేసి భవానీపురం పోలీస్టేషన్‌కు తరలించారు. అలాగే మునిసిపల్ కార్పొరేషన్ వర్కర్స్ అండ్ ఎంప్లాయీస్ యూనియన్ నగర ప్రధాన కార్యదర్శి ఎం డేవిడ్‌తోపాటు పలువురు నాయకులు, కార్మికులను ఆర్‌ఆర్‌పేట పోలీస్టేషన్‌కు తరలించారు. దీంతో ఎక్సెల్‌ప్లాంట్ వద్ద తీవ్ర ఉద్రిక్తత నెలకొంది. అరెస్టు చేసిన నేతలను, కార్మికులను రాత్రి సమయంలో విడుదల చేశారు.

**వెహికల్ డిపోలో మెరుపు సమ్మె**

అలాగే అక్రమ అరెస్టులను ఆపాలని, కార్మికుని కుటుంబాన్ని అన్ని విధాలుగా ఆదుకోవాలని పూర్ణానందంపేటలోని నగరపాలక సంస్థకు చెందిన వెహికల్ డిపోలోని డ్రైవర్లు, క్లీనర్లు, ఇతర కార్మికులు మంగళవారం మెరుపుసమ్మెకు దిగారు. వాహనాలను నిలుపుదల చేశారు. వెహికల్ డిపో యూనియన్ కార్యదర్శి ధనకొండ వెంకటేశ్వరరావు, మున్సిపల్ కార్పొరేషన్ వర్కర్స్ అండ్ ఎంప్లాయీస్ యూనియన్ నగర అధ్యక్షులు ఎస్ జ్యోతిబాస్, నాగేశ్వరరావు, వీరబాబు, తదితర కార్మికులు రాత్రి వరకు ఆందోళన నిర్వహించారు.

**కార్మికుడి కుటుంబానికి రూ.25 లక్షలు పరిహారంగా ఇవ్వాలి**

**కె.ఉమామహేశ్వరరావు డిమాండ్**

రాజేష్ కుటుంబాన్ని ఆదుకోవాలని వెహికల్ డిపోలో డ్రైవర్లు, క్లీనర్లు చేస్తున్న ఆందోళనకు సిఐటియు రాష్ట్ర, జిల్లానేతలు మద్దతుగా నిలిచారు. రాత్రి వరకూ ఆందోళన కొనసాగించారు. ఎపి మునిసిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయీస్ ఫెడరేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.ఉమామహేశ్వరరావు, సిఐటియు ఎన్‌టిఆర్ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఎ.వెంకటేశ్వరరావు, ఎన్‌సిహెచ్ శ్రీనివాస్, సిపిఎం ఫ్లోర్‌లీడర్ బోయి సత్యబాబు తదితర నాయకులు, కార్మికులు, ప్రజాసంఘాల నేతలు పాల్గొని ఆందోళన నిర్వహించారు. ఈ సందర్భంగా ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ రాజేష్ కుటుంబాన్ని అన్ని విధాలుగా ప్రభుత్వం, నగరపాలక సంస్థ ఆదుకోవాలని డిమాండ్ చేశారు. మున్సిపల్ కార్మికులకు భద్రత లేకుండా పోయిందన్నారు.

**వైసిపి నేతల రాజీ ప్రయత్నాలు విఫలం**

నగరపాలక సంస్థ డిప్యూటీ మేయర్ అవుతు శ్రీశైలజ, ప్రజారోగ్య విభాగం ముఖ్యఅధికారి (సిఎంఒహెచ్) డాక్టర్ పి.రత్నావళి, పలువురు వైసిపి నేతలు చేస్తు రాజీ ప్రయత్నాలను ఆందోళనకారులు తీవ్రంగా వ్యతిరేకించారు. మృతుని కుటుంబానికి రూ.10 లక్షలు వరకు నగరపాలక సంస్థ నుంచి ఇప్పిస్తామని, కార్మికుడి కుటుంబాన్ని ఆదుకుంటామని వారు చేసిన **ప్రయత్నం విఫలమైంది.**

**గుట్టుగా దహన సంస్కారాలు**

అయితే మున్సిపల్ అధికారులు మృతిచెందిన కార్మికునికి గుట్టుగా పోస్టుమార్టం చేయించి కుటుంబ సభ్యులకు అప్పగించినట్లు తెలిసింది. అంతేగాక వెంటనే మృతదేహానికి దహన సంస్కారాలు నిర్వహించినట్లు తెలిసింది. మరోవైపు కార్మికుడు మృతికి నిరసనగా వెహికల్ డిపోలోని కార్మికులు వాహనాలను నిలుపుదల చేశారు.

**సిపిఎం, సిఐటియు ఖండన**

**భవానీపురం :** కార్మికుడి కటుంబాన్ని ఆదుకోవాలని కోరిన నేతలను బలవంతంగా పోలీసులు అరెస్ట్ చేయడాన్ని సిపిఎం ఎన్‌టిఆర్ జిల్లా కార్యదర్శి డి.వి.కృష్ణ ఖండించారు. డి.వి.కృష్ణతోపాటు పశ్చిమ సిటీ నాయకులు ఇ.వి.నారాయణ, ఎస్. సుబ్బారెడ్డి, కె.సూరిబాబు, ఐద్వా నాయకులు గాదె ఆదిలక్ష్మి, కుండనాల శేషుమణి, స్వప్న తదితరులు భవానీపురం పోలీస్‌స్టేషన్‌కు చేరుకుని నాయకులకు సంఘీభావం ప్రకటించారు. సిఐటియు సెంట్రల్ సిటీ ప్రధాన కార్యదర్శి ఎంవి సుధాకర్, నాయకులు ఎం.సీతారాములు, వై శ్రీను ఖండించారు. అరెస్టులను తీవ్రంగా నిరసించారు.



అరెస్టయిన భవానీపురం పోలీసుస్టేషన్లో ఉన్న నేతలను పరామర్శిస్తున్న సిపిఎం ఎన్‌టిఆర్ జిల్లా కార్యదర్శి డివి.కృష్ణ తదితరులు

## కొత్త ఆశలు

(మొదటి పేజీ తరువాయి)

గృహ ప్రవేశాలు జరగనున్నాయి.

**లాభాల పంట సాగాలని**

2022-23 వ్యవసాయ సీజన్‌లో ఖరీఫ్‌లో అత్యధికంగా 3.93 లక్షల ఎకరాల్లో సాగైన వరి పంట దిగుబడులు గత మూడేళ్ళతో పోల్చితే ఈ సీజన్‌లో అధికంగా ఉంది. సగటున 75 కిలోల బస్తాలు 33కు పైగా దిగుబడులు వస్తున్నాయి. మాండూస్ తుఫాను వర్షాలకు తడవడంతో ధాన్యం అమ్మకాల్లో రైతులు సమస్యలు ఎదుర్కొంటున్నారు. రైతులు నష్టపోకుండా నాణ్యతా ప్రమాణాలు కొంత మేర సడలించి ప్రభుత్వం ధాన్యం సేకరిస్తుందని ఆశిస్తున్నారు. రెండో పంట రబీలో 3.35 లక్షల ఎకరాల్లో సాగయింది. మినుము పంట ఎక్కువగా సాగయింది. అపరాలు దిగుబడులపైనా, మార్కెట్ ధరలపైనా రైతులు ఆశలు పెట్టుకున్నారు. విదేశీ మారకద్రవ్యాన్ని ఆర్జిస్తూ తలసరి ఆదాయంలో జిల్లాను ముందు వరుసలో నిలుపుతున్న ఆక్వా రంగం గత ఏడాది ఒడిదుడుకులను ఎదుర్కొంది. ఈ ఏడాది తిరిగి పుంజుకుంటుందని ఆశిస్తున్నారు.

## రద్దు చేసిన పెన్షన్లు పునరుద్ధరించాలి : సిపిఎం



**ప్రజాశక్తి - విజయవాడ :** పెన్షన్ల రద్దుపై ముఖ్యమంత్రి మోసపూరిత ప్రకటనలు ఆపి వాటిని పునరుద్ధరించాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు సిహెచ్.బాబూరావు డిఆమండ్ చేశారు. సామాజిక తనఖీ పేరుతో పెన్షన్లను తొలగించడాన్ని నిరసిస్తూ శనివారం 61వ డివిజన్ శాంతినగర్‌లో సిపిఎం ఆధ్వర్యంలో పెన్షన్‌దారులు నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా బాబూరావు మాట్లాడుతూ పెన్షన్ల రద్దుతో కొందరు పెన్షనర్లు మానసిక ఆందోళనతో ప్రాణాలు కోల్పోతున్నారని అన్నారు. ఈ ఆందోళనలో సిపిఎం సెంట్రల్ సిటీ కార్యదర్శి బి.రమణారావు, నాయకులు దుర్గారావు, సిహెచ్.శ్రీనివాస్, ఎస్కే పీరు, బి.రాంబాబు, అమ్ములు, నిజాముద్దీన్, అరుణ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా నూతన సంవత్సర వేడుకలు

ప్రజాశక్తి-యంత్రాంగం

**2022 సంవత్సరానికి వీడ్కోలు పలుకుతూ 2023 సంవత్సరానికి ఆహ్వానం పలుకుతూ జిల్లాలోని పలు ప్రాంతాల్లో శనివారంనాడు వేడుకలు జరిగాయి.**

**గుడివాడ :** నూతన సంవత్సర వేడుకలను ప్రజలందరూ సంతోషంగా జరుపుకోవాలని రావి వెంకటేశ్వరరావు ఆకాంక్షించారు. శనివారం స్థానిక మల్లాయిపాలేంలోని అయిల్ మిల్‌లో నందివాడ మండల టిడిపి నేతల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న న్యూ ఇయర్ కేకుల పంపిణీ కార్యక్రమాన్ని మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వరరావు ప్రారంభించారు. మండల టిడిపి నాయకులు కాకరాల సురేష్, యలమంచిలి సతీష్ తదితరులు పాల్గొన్నారు. స్థానిక పురపాలక సంఘ కౌన్సిల్ హాల్‌లో పురపాలక సంఘ పబ్లిక్ హెల్త్ సిబ్బంది ఆధ్వర్యంలో వేడుకలు నిర్వహించారు. మున్సిపల్ కమిషనర్ పి.సంపత్‌కుమార్ మాట్లాడారు. వెలగపూడి రామకృష్ణ మెమోరియల్ స్కూల్ విద్యార్థులు, అధ్యాపకులు, పూర్వ విద్యార్థులు సందడి చేశారు. ప్రధానోపాధ్యాయులు మాట్లాడారు. ఫిజిక్స్ ఉపాధ్యాయులు గబ్బిట రామనాథ్‌బాబు సొంత నిధులతో పాఠశాలకు సౌండ్ సిస్టం అందజేశారు. పూర్వ విద్యార్థుల అసోసియేషన్ సభ్యులు వెలివెల వెంకట రాజేష్, పినమాల నాగ కుమార్, పెన్నేరు శ్రీనివాసరావు, గోవాడ సునీల్, తిరుమలశెట్టి రవీంద్రనాథ్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు. **మచిలీపట్నం రూరల్ :** రాష్ట్ర ప్రజలకు మాజీ మంత్రి కృష్ణాజిల్లా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, మచిలీపట్నం శాసనసభ్యులు పేర్ని వెంకట్రామయ్య(నాని) నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. **కలెక్టరేట్ (కృష్ణా) :** జిల్లా కలెక్టర్ పి. రంజిత్ బాషా, జాయింట్ కలెక్టర్ డాక్టర్. అపరాజిత సింగ్ లు జిల్లా ప్రజలకు,ప్రజా ప్రతినిధులకు, జిల్లా అధికారులకు పాత్రికేయులకు శనివారం నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. కొత్త సంవత్సరంలో కొత్త ఆశయాలతో, లక్ష్య సాధనతో జిల్లాను ముందుకు తీసుకువెళ్లాలని ఈ సందర్భంగా కలెక్టర్, జె సి అధికారులను ఉద్దేశించి మాట్లాడారు. **బంటుమిల్లి :** స్థానిక సెయింట్ జాన్స్ హైస్కూల్‌లో కొత్త సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. సాబు జాన్ ఝాన్సీ సాబు కేక్ కట్ చేశారు. విద్యార్థులు బెలూన్లతో ఆకర్షణయంగా నిలిచారు. ఉపాధ్యాయులు, విద్యార్థులు వేడుకలు చేసుకున్నారు. **పెదపారుపూడి :** మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిపి గోగం సురేష్ కేకు కట్‌చేశారు. ఎంపిడిఒ టి.సీతామహాలక్ష్మీ శుభాకాంక్షలు తెలిపారు. పంచాయతీ కార్యదర్శులు, సచివాలయ సిబ్బంది, ఎన్ఆర్ఇజిఎస్ సిబ్బంది, ఇఒ పిఆర్అండ్ ఆర్‌డి నాగిరెడ్డి, ఎంపిడిఒ ఆఫీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



బంటుమిల్లిలో కేట్‌కట్‌చేస్తున్న సాబుజాన్,ఝాన్సీ సాబు



పెదపారుపూడి మండల పరిషత్ కార్యాలయంలో

## ఆర్‌కెకు సేవా పురస్కారం

**గుడివాడ :** విజయవాడ హెల్పింగ్ హాండ్స్ వార్షికోత్సవ సందర్భంగా మానవసేవే మాధవ సేవ అనే నినాదంతో పవన్ కళ్యాణ్ స్ఫూర్తితో గుడివాడ పట్టణంలో అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న జనసేన పార్టీ నాయకులు మాచర్ల రామకష్ణ (ఆర్‌కె)ను సత్కరించి సేవా పురస్కారం అందజేయడం అభినందనీయమని జనసేన నాయకులు షేక్ కరీం, అయప్ప, చరణ్, మీరాషరీఫ్ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శుక్రవారం విజయవాడలోని హెల్పింగ్ హాండ్స్ కార్యాలయంలో జనసేన నాయకుడు ఆర్‌కెను ఘనంగా సత్కరించినట్లు తెలిపారు. గుడివాడలో పేదలకు అసరాగా నిలిచి, వృద్ధులను అదుకోవడం, అనాథ మృత దేహాలకు దహన సంస్కారాలు, రోడ్లను సొంత నిధులతో చేయిస్తున్నారన్నారు. వేసవిలో తాగునీటిని అందించడం వంటి పలు సేవా కార్యక్రమాలు నిర్వహించినందుకు సేవా పురస్కారాన్ని అందజేశారని వివరించారు.

## ధాన్యం కోనుగోలు కేంద్రం పరిశీలన

**గుడివాడ :** గుడివాడ రూరల్ మండలంలోని రామన్నపూడి గ్రామ సచివాలయం పరిధిలోని ఆర్‌బికె సెంటర్‌లోని ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఎంపీడీవో వెంకటరమణ శనివారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా రైతులు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యల పై చర్చించి వాటి పరిష్కార మార్గాలను ఫీల్డ్ సిబ్బంది సమక్షంలో సూచించారు. అనంతరం జగనన్న హౌసింగ్ లేఅవుట్లు పరిశీలించి, గృహ లబ్ధిదారులతో సమావేశం ఏర్పాటు చేసి త్వరతిగతిన ఇళ్లు నిర్మించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ధాన్యం విక్రయానికి అవకాశం కల్పించాలని వినతి

**కోడూరు :** మాగాణి భూముల్లో సార్వాపంట పండిన ధాన్యాన్ని మండల కేంద్రంలో అమ్ముకోవటానికి తమకు అవకాశం కల్పించాలని కోడూరు మండల రైతులు తహశీల్దార్ లతీఫ్ పాషకు శనివారం వినతిపత్రం అందజేశారు. కోడూరు, రామకృష్ణాపురం ఆర్‌బికెలకు కోడూరు, అవనిగడ్డ, చల్లపల్లి, పాగోలు, చిట్టూర్పు గ్రామాలకు చెందిన మిల్లులుకేటాయించారు. తాము వేరే గ్రామాల్లోని రైస్ మిల్లులకు ధాన్యం పంపుకోవటానికి కోడూరు నుండి అవనిగడ్డ వెళ్ళే రహదారి పరిస్థితి అధ్వానంగా గోతులమయంగా ఉందని పేర్కొన్నారు. కోడూరులోని శ్రీ విఙ్ఞేశ్వర రైసు మిల్లుకు ధాన్యాన్ని తరలించటానికి అవకాశం ఇప్పించి తమను ఆదుకోవాల్సిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో రైతులు అమ్మిశెట్టి వెంకటేశ్వరరావు, అమ్మిశెట్టి వీరభద్రరావు, కంచర్లపల్లి సుధాకర్, పోతుల నాగరాజు, మేడూరి వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత

### జిల్లా అటవీశాఖ అధికారి రాజశేఖరరావు

ప్రజాశక్తి-తోట్లవల్లూరు

రాష్ట్రప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు ప్రజలకు ఎలా అందుతున్నాయో తెలుసుకుని లోపాలు ఉంటే పరిష్కరించడమే గ్రామదర్శిని ముఖ్య లక్ష్యమని జిల్లా అటవీ శాఖ అధికారి (గ్రామదర్శిని ప్రత్యేక అధికారి) కె.రాజశేఖర్‌రావు అన్నారు. తోట్లవల్లూరు మండలంలోని మండలంలోని ఐలూరు గ్రామంలో శనివారం గ్రామదర్శిని కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలోని ప్రాథమిక ఉన్నత పాఠశాల, పిహెచ్‌సి సెంటరు, గ్రామ సచివాలయం, అంగన్వాడీ కేంద్రాలను ఆయన పరిశీలించి పనితీరును సమీక్షించారు. ప్రాథమిక ఉన్నత పాఠశాలలో అన్ని అంశాలు మెరుగ్గా ఉన్నాయని తెలిపారు. విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనాన్ని తిన్నారు. ప్రభుత్వం ఎనిమిదో తరగతి విద్యార్థులకు ఇచ్చిన ట్యాబులను పరిశీలించి, వాటిని ఏ విధంగా వినియోగిస్తున్నదీ విద్యార్థుల నుంచి తెలుసుకున్నారు. గ్రామ సచివాలయ నిర్మాణం అసంపూర్తిగా ఉందని, అది పూర్తి కావాల్సి ఉందన్నారు. జగనన్న కాలనీలో 26 ఇళ్లు మంజూరు కాగా, 16 నిర్మాణ దశలో ఉన్నాయని, 8 పూర్తిగా నిర్మాణమయ్యాయన్నారు. కృష్ణానది అవతల వైపు ఉన్న కనిగిరి లంక, ములకలపల్లి లంకలకు పడవపై ప్రయాణం చేసి వెళ్లారు. ములకలపల్లి లంకలో వరదలకు కోతకు గురవుతున్న రైతుల వ్యవసాయ భూములను పరిరక్షించేందుకు చర్యలు తీసుకోవాలని సర్పంచ్ పెరాటి సుజాత అటవీశాఖ అధికారులను కోరారు. వెదురు చెట్లు నాటేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ షరీఫ్, ఈవో పి ఆర్ డి రవికాంత్, సెక్రటరీ సుభాష్ కుమార్, గ్రామ సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.



పడవలో వెళ్తున్న రాజశేఖరరావు



విద్యార్థులకు ట్యాబులు పంపిణీచేస్తున్న అధికారి

## 8న వికెఆర్ కళాశాల పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

ప్రజాశక్తి-గన్నవరం

గన్నవరం విమానాశ్రయానికి ఎదురుగా ఉన్న వీ కే ఆర్ కళాశాల నూతన భవన సముదాయంలో కళాశాల పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఈనెల 8వ తేదీన నిర్వహిస్తున్నట్లు పూర్వ విద్యార్థుల సంఘం అధ్యక్ష కార్యదర్శులు ఎం వి ఎల్ ప్రసాద్, ఎన్ బి ఎం మురళీకృష్ణ తెలిపారు. శనివారం కళాశాలలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. ఏటేటా జనవరిలో మొదటి ఆదివారం పూర్వ విద్యార్థుల సమ్మేళనం నిర్వహించేలా నిర్ణయం తీసుకున్నట్లు చెప్పారు. ఈ ఏడాది మొదటి ఆదివారం ఒకటో తేదీన వచ్చిన కారణంగా, రెండో ఆదివారం 8న ఈ సమ్మేళనం జరుగుతుందన్నారు. ఆల్ బ్యాచెస్ విద్యార్థులు రావచ్చునని వివరించారు.



## యుటిఎఫ్ మొవ్వ మండల నూతన కార్యవర్గం

ప్రజాశక్తి-మొవ్వ

యూటీఎఫ్ మొవ్వ మండల కార్యవర్గ సమావేశం శనివారం కూచిపూడి. కోనేరు వినోద్ బాబు కాంప్లెక్స్‌లో జిల్లా అధ్యక్షులు బందెల కనకారావు, జిల్లా కార్యదర్శి ఎన్.వెంకటేశ్వరరావు సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించారు. మండలం నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షులుగా పాగోలు రమేష్ బాబు, అధ్యక్షులుగా ఎం.రత్నగిరిరావు, సహ అధ్యక్షులుగా వైవి సతీష్, సహాధ్యక్షురాలుగా కె.నిర్మల, ప్రధాన కార్యదర్శిగా ఎం.శివ కుమార్, కోశాధికారిగా కె.శివనాగరాజు, కార్యదర్శులుగా బీహెచ్ చంద్రశేఖరరావు, ఎ.విటల్ ప్రసాద్, పి.బి.శ్రీనివాసరావు, పి.సురేష్ బాబు, బి.బేబీ కుమారి, ఎం.లక్ష్మీ మంజూష, బి.చెన్నకేశవ కమిటీ సభ్యులుగా ఎన్నికయ్యారు. ఆడిటర్‌గా కె.బ్రహ్మం జిల్లా కౌన్సిలర్లుగా కె.చింతయ్య, ఎం.అనురాధ, ఎం.రవీంద్రబాబు ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు బందెల కనకారావు మాట్లాడుతూ సిపిఎస్ రద్దును వెంటనే అమలు పరచాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. 2022లో బదిలీల నిమిత్తం జీవోలు 187 ఉపాధ్యాయులకు చాలా లోటు చేసే విధంగా ఉన్నాయని పేర్కొన్నారు. వాటిని సరిచేసి ప్రమోషన్లు, బదిలీలకు సరైన జీవోను ఇచ్చి అందరికీ న్యాయం చేయాలని కోరారు

## ఘనంగా ఎస్ఎఫ్ఐ 53వ ఆవిర్భావ దినోత్సవం

**గుడివాడ :** ఎస్ఎఫ్ఐ 53వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు పట్టణంలో పలు పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు సమరం ఫెడరేషన్ జెండాను ఎగరవేసి, విద్యార్థులతో కలిసి కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 1970లో కేరళ రాష్ట్రంలో ఆవిర్భవించిన ఎస్ఎఫ్ఐ 53 ఏళ్ల ప్రస్థానంలో విద్యా రంగ సమస్యలపై దేశవ్యాప్తంగా నిర్వహించిన పోరాటాల ద్వారా హక్కులు సాధించుకున్నారన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## జి ప్లస్ త్రీ ఇళ్లు ఎప్పుడిస్తారు?

ప్రజాశక్తి-ఉయ్యూరు

ఉయ్యూరు నగరపంచాయతీ పరిధిలో తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలో ఉండగా నిర్మించిన టిడ్కో ఇళ్లను ఎప్పుడు లబ్ధిదారులకు ఇస్తారో వెల్లడించాలని 20వ వార్డు కౌన్సిలర్ పంద్రాజు సుధారాణి అధికారులను నిలదీశారు. మున్సిపల్ చైర్మన్ వల్లభనేని సత్యనారాయణ అధ్యక్షతన శనివారం నగర పంచాయతీ కౌన్సిల్ సాధారణ సమావేశం జరిగింది. సుధారాణి మాట్లాడుతూ ఉయ్యూరు, గండిగుంటలో అసంపూర్తిగా ఉన్న జి ప్లస్ త్రీ ఇళ్లు గురించి ప్రస్తావించారు. ఇళ్ల కోసం డబ్బు కట్టిన వారిలో కొంతమంది అనర్హులని చెప్పి వారిపేర్లు జాబితా నుంచి తొలగించారని వారికి తిరిగి డబ్బు ఎప్పుడిస్తారని ప్రశ్నించారు. టిడ్కో గృహాల వద్ద మౌళిక వసతుల పనులు జరుగుతున్నాయని పనులు పూర్తయిన తరువాత అప్పగిస్తామని, ప్రభుత్వం నుంచి డబ్బురాగానే తొలగించిన వారికి చెల్లిస్తామని కమిషనర్ పి.వెంకటేశ్వరరావు వివరణ ఇచ్చారు.

## మధ్యాహ్న భోజనం నాణ్యంగా ఉండాలి

ప్రజాశక్తి-బంటుమిల్లి

మధ్యాహ్న భోజనం నాణ్యంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని ఉపాధ్యాయులను ఎంపిపి చిన్నబాబు కోరారు. బంటుమిల్లి మండలం నాగేశ్వరావుపేట గ్రామంలో మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలను శుక్రవారం ఆయన సందర్శించారు. నాగేశ్వరావుపేట పంచాయతీ ఇన్‌ఛార్జి యనుముల కొండా, జానకిరామపురం కన్వీనర్ లక్కప్రగడ మారుతి, స్కూలు హెచ్ఎం శశిరేఖతో మాట్లాడారు. జగనన్న విద్యాకానుక ఎలా అందుతోందని పిల్లలను అడిగి తెలుసుకున్నారు. పిల్లలకు ఎలాంటి కొరత ఉన్నా తన దృష్టికి తీసుకురావాలని కోరారు. మధ్యాహ్న భోజనం నాణ్యంగా ఉండేలా ఉపాధ్యాయులు పర్యవేక్షించాలని కోరారు. శ్మశాన వాటిక చెట్లతో నిండి ఉందనీ, రహదారి కూడా సరిగా లేదని అభివృద్ధికి చర్యలు తీసుకోవాలని ఎంపిపిని కొండా కోరారు. తక్షణమే రూ.5 లక్షలు గ్రాండ్ మంజూరుచేస్తానని ప్రకటించారు. ఈ కార్యక్రమంలో రైతు భరోసా కేంద్రం డైరెక్టర్ యనుముల వీరబాబు, బుక్ కీపర్ మల్లవోలు సునీత, వీరంకి అన్నపూర్ణ, స్కూల్ చైర్మన్ చిట్టిబొమ్మ స్వప్న, మట్టా శ్రీ రావమ్మ వాలంటీర్ బి.నాగలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న దుర్గగుడి ఈవో భ్రమరాంబ

## భవానీదీక్షలు విజయవంతంగా పూర్తిచేశాం

- దుర్గగుడి ఈవో దర్భముళ్ల భ్రమరాంబ

**ప్రజాశక్తి - వన్‌టౌన్ :** శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామి వారి దేవస్థానంలో డిసెంబర్ 15 నుండి 19 వరకు ఐదు రోజులపాటు శ్రీ అమ్మవారి భవాని దీక్ష విరమణలు అన్ని శాఖల సమన్వ యంతో అత్యంత వైభవంగా మరియు దిగ్విజయంగా నిర్వహించడం జరిగిందని ఆలయ కార్యనిర్వహణాధికారి డి. భ్రమరాంభ చెప్పారు. శనివారం దుర్గగుడి మహామండపం ఆరవ అంతస్తులో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతు పై ఐదు రోజులకు భవానీలు, సాధారణ భక్తులు కలిపి సుమారుగా మొత్తం 5 లక్షల 40 వేల మంది శ్రీ అమ్మవారిని దర్శించుకున్నారన్నారని తెలిపారు. గత సంవత్సరం మొత్తం 3 లక్షల 50 వేల మంది, 2020 సంవత్సరంలో (కోవిడ్ సమయం) 1,50,000 ల మంది శ్రీ అమ్మవారిని దర్శించుకున్నారని ఆమె వివరించారు. ఈ ఐదు రోజులలో సుమారు 15 లక్షల పైగా లడ్డూలు భక్తులు కొనుగోలు చేశారని చెప్పారు. ఈ ఐదు రోజులలో సుమారు 23,700 వేలమందికి అన్న ప్రసాదం, 78,614 మందికి ఉచిత ప్రసాదం పంపిణీ చేయడం జరిగిందన్నారు. మరియు దేవస్థానం వారు మజ్జిగ ప్యాకెట్లు పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు. గత సంవత్సరం రూ.6,15,69, 182లు, ఈ సంవత్సరం రూ.7,68, 47,089లు ఆదాయం వచ్చినదని, గత సంవత్సరం సుమారు రూ. 4 కోట్లు ఖర్చు కాగా, ఈ సంవత్సరం సుమారు రూ. 6 కోట్లు ఖర్చు అయినట్లు ఈవో భ్రమరాంబ తెలిపారు. ఈ సమావేశంలో ఇఇ కోటేశ్వరరావు, రమ, ప్రధానార్చకులు పాల్గొన్నారు.

## తిరువూరు నగరపంచాయతీ కౌన్సిల్ సమావేశం

**ప్రజాశక్తి -తిరువూరు :** తిరువూరు నగరపంచాయతీ కౌన్సిల్ అత్యవసర సమావేశం చైర్ పర్సన్ గత్తం కస్తూరి బాయి అధ్యక్షతన శనివా రం జరిగింది. అర్హత ఉన్న పేదల పెన్ష న్లు తొలగించటం దారుణమని టిడిపి కౌన్సిలర్లు షేక్ హుసేన్, నాళ్ళ సురేంద్ర అన్నారు. దీనిపై కమీషనర్ వెంకటేశ్వ రరావు మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నిబంధనల ప్రకారమే తొల గింపలు ఉంటాయన్నారు. కోతులు, కుక్కలు, పందులు పట్టణంలో విచ్చల విడిగా తిరు గుతూ ప్రజలను భయభ్రాం తులకు గురిచేస్తు న్నాయని, వీటి నివా రణకు చర్యలు తీసుకోవాలని అనేక కౌన్సిల్ సమావే శాలలో కోరుతున్నా నేటికి స్పదించక పోవటంపై టిడిపి సభ్యులు అసహనం వ్యక్తం చేశారు. అనంతరం వివి అభివద్ధి పనులకు సమావేశం ఆమోదం తెలిపింది.

# గంజాయి మత్తులో యువత



**మనం నూతన సంవత్సరంలోకి అడుగుపెట్టాం. ఎన్నో ఆశలు, ఆశయాలతో ముందుకు ఉరికేందుకు నూతన సంవత్సరానికి ఘన స్వాగతం పలికాం. సంబరాలు మిన్నంటే వేళ జనం కేరింతలు, ముఖ్యంగా యువత ఉరకలెత్తే ఉత్సాహంతో భవిష్యత్తును ఎంతో అందంగా తీర్చిదిద్దుకోవాలని ఆకాంక్షతో నింగి నేల కాంతుల హేళలో పరవశించిపోయారు, పోతున్నారు. భావి భారత భవిష్యత్తు నిర్దేశకులు యువతేనన్న సంగతి మనందరికీ తెలిసిందే. కానీ మన దేశంలో యువతకు తగిన ప్రోత్సాహం లేక, ఉపాధి కల్పన, ఉద్యోగ అవకాశాలు పెద్దగా లేక పక్కదారి పట్టే పరిస్థితి దాపురిస్తోంది. ఉన్నత చదువులు చదివిన వారికి కూడా సమాజంలో గౌరవ ప్రదమైన ఉద్యోగ అవకాశాలు లేకుండా పోతున్నాయి.**

వీక్షణం

ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటీకరించడం, కార్పొరేట్ సంస్కృతి, ప్రైవేటీకరణ విధానాలతో ఉన్న కాస్త ఉద్యోగాలు కూడా అవుట్‌సోర్సింగ్, కాంట్రాక్టు పద్ధతిలో భర్తీ చేయడం వంటి చర్యలతో యువతలో తీవ్ర నిరుత్సాహం నెలకొంటోంది. యువ శక్తి నిర్వీర్యం అవుతోంది. తీవ్ర నిరాశా నిస్పృహలతో పక్కదారి పడుతోంది. ముఖ్యంగా మద్యానికి బానిస అవుతోంది. గంజాయి మత్తులో జోగుతోంది. ఇటీవల కాలంలో విస్తృతంగా సరఫరా అవుతున్న గంజాయికి బానిస అవుతోంది. గంజాయి అక్రమ రవాణపై నిఘా కొరవడటంతో ఎన్‌టిఆర్ జిల్లాలో గంజాయి మాఫియా చెలరేగిపోతోంది. ఇటీవల కాలంలో పెద్దఎత్తున సరుకు పట్టుబడడమే ఇందుకు నిదర్శనం. పెనుగంచిప్రోలు వద్ద 100 కిలోల వరకూ గంజాయిని తరలిస్తుండగా పోలీసులు పట్టుకున్నారు. నలుగురిని అరెస్టు చేశారు. అరెస్టయిన నలుగురు విజయవాడకు చెందిన ఒక మధ్యవర్తి నుంచి కొనుగోలు చేశారు. నలుగురిలో ముగ్గురు నిందితులు విజయవాడతోపాటు గుంటూరు జిల్లా కొలనుకొండకు చెందిన వారు. వీరికి పాడేరుతో పాటు విశాఖపట్నంలోని ఇతర ఏజెన్సీ ప్రాంతాల్లో గంజాయి సాగు చేసే వారితో ప్రత్యక్ష సంబంధాలున్నట్లు చెబుతున్నారు. ఈ నేపథ్యంలో గంజాయి రవాణాకు విజయవాడను గేట్‌వేగా రవాణాదారులు వాడుకుంటున్నారు. విజయవాడలో దాదాపు 20 నుంచి 25కి పైగా గంజాయి మాఫియా ముఠాలు పనిచేస్తున్నట్లు అంచనా. యువతకు గుట్టుగా సరఫరా చేస్తూ సొమ్ము చేసుకుంటుఆన్నరు. గంజాయికి భారీగా డిమాండ్ పెరుగుతుండడంతో ఏజెన్సీ గ్రామాల్లో ఇతర మధ్యవర్తుల నుండి దానిని తీసుకొచ్చి హైదరాబాద్, ముంబై, చెన్నై, బెంగళూరు, ఇతర మెట్రోపాలిటన్ నగరాలకు రవాణా చేస్తున్నట్లు పోలీసులు భావిస్తున్నారు. ఎవరికీ అనుమానం రాకుండా ఏకంగా కళాశాలల విద్యార్థులను, యువకులను రవాణాలో పావులుగా వాడుకుంటున్నారు.కొరియర్లుగా ఉపయోగించుకుంటున్నారు. మామూలు ప్రయాణికుల మాదిరిగానే గంజాయి ముఠాలు తమ అక్రమ వ్యాపారాన్ని కొనసాగిస్తున్నాయి. దీని కోసం ఎపిఎస్ఆర్‌టిసి బస్సులు, రైళ్ల వంటి ప్రజా రవాణానూ ఎంచుకుంటున్నాయి. వివిధ మార్గాల్లో గంజాయిని విజయవాడ నగరానికి రవాణా చేస్తున్నాయి. నగర శివార్ల ప్రాంతాల నుంచే చీకటి వ్యాపారం నిర్వహిస్తున్నట్లు సమాచారం. మరోవైపు గంజాయి మత్తులో విద్యార్థులు, యువతను చిత్తైపోతున్నారు. చదువును, కెరీర్‌ను నిర్లక్ష్యం చేసుకుంటూ భవిష్యత్‌ను పాడుచేసుకుంటున్నారు. గతంలో ఇంజినీరింగ్, మెడిసిన్, మేనేజ్‌మెంట్ కోర్సుల విద్యార్థులు కొందరు గంజాయికి అలవాటు పడేవారు. కానీ ప్రస్తుతం డిగ్రీ, ఇంటర్మీయడిట్ విద్యార్థులు కూడా దీనికి బానిసలుగా మారుతున్నారు.



రోడ్డు, రైలు మార్గాల ద్వారా భారీ ఎత్తున హనుమాన్ జంక్షన్–విజయవాడ మధ్యలో గిడ్డంగులకు తరలిస్తున్నట్లు సమాచారం. అక్కడ నుంచి చిన్నచిన్న బస్తాల్లో ప్యాక్ చేసి అధిక శాతం సరుకును తెలంగాణ, కర్ణాటక, తమిళనాడులకు సరఫరా చేస్తున్నారు. తక్కిన దానిని విజయవాడలోనే విక్రయిస్తున్నారు. చిన్నచిన్న పొట్లాలుగా చేసి విక్రయిస్తున్నారు. ఒక్కో ప్యాకెట్ రూ.500 నుంచి రూ.2వేల చొప్పున విక్రయిస్తున్నట్లు సమాచారం. గంజాయి పొడి కూర్చిన సిగరెట్‌ను రూ.100 నుంచి రూ.300 వరకు అమ్ముతున్నారు. అధికారవర్గాల అంచనా ప్రకారం విజయవాడ నగర పరిధిలో నెలకు రూ.3 కోట్ల వరకు గంజాయి విక్రయాలు సాగుతున్నట్లు అంచనా. గంజాయికి అలవాటు పడిన యువత యధేచ్ఛగా రెచ్చిపోతోంది. బ్లేడ్ బ్యాచ్‌లతో ప్రజలకు ప్రమాదం పొంచి ఉంటోంది. ఇప్పటికే పలు ఘటనల్లో బ్లేడ్ బ్యాచ్ ముఠాల పాత్రను పెరిగిపోతోంది. ఇప్పటికైనా పోలీసులు గంజాయి అక్రమ రవాణాను అరికట్టి యువత భవిష్యత్తును కావాల్సిన అవసరం ఉంది.

- జి.విజయ్‌కుమార్

## నూతన సంవత్సర సంతోషాన్ని విషాదంగా మార్చొద్దు : ఎసిపి

**ప్రజాశక్తి-నందిగామ**

నూతన సంవత్సర వేడుకల్ని విషాదంగా మార్చొద్దని ఏసీపీ నాగేశ్వర్ రెడ్డి తెలిపారు.శనివారం నందిగామ పోలీస్ స్టేషన్లో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నూతన సంవత్సర సందర్భంగా జరుపుకునే వేడుకలు విచ్చలవిడిగా తాగి, తిరిగి, కుటుంబాలను విషాదంగా మార్చ వద్దని కోరారు. మద్యం తాగి వాహనాలు నడిపితే పదివేల ఫైన్ తో పాటు వాహనాలు సీజ్ చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ సమావేశం సిఐ సతీష్, ఎస్సైలు పండు దొర, సురేష్ మరియు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## అమరావతి వర్క్ షాప్ ప్రారంభం

**ప్రజాశక్తి-నందిగామ**

నందిగామ పట్టణం లోని కుమారస్వామి నగర్‌లో శనివారం నూత నంగా అమరావతి వర్క్ షాప్, ఏ టు జెడ్ బిల్డింగ్ సొల్యూషన్స్ సెంటర్ ప్రారంభోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ వర్క్ షాప్ ను మాజీ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య ప్రారంభించారు. అనంతరం వర్క్ షాప్ ను సందర్శించి యాజమాన్యం వారికి మరియు వారి సిబ్బందికి సౌమ్య శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ మా ఈ వర్క్ షాప్ నందు బిల్డింగ్ లకు సంబంధించి టైల్స్ తో పాటు బిల్డింగ్ నిర్మాణానికి సంబంధించిన అన్ని రకముల వస్తువులను సప్లై చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ ప్రముఖులు, స్థానిక తెదేపా నేతలు పాల్గొన్నారు.